www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -316 శనివారం 21 ఫిబ్రవరి 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## సుంకాలు చట్టవిరుద్ధం



**టారిఫ్‌లు రద్దు**

**ట్రంప్‌నకు అమెరికా సుప్రీంకోర్టు గట్టి షాక్**

**6-3 మెజారిటీతో న్యాయస్థానం తీర్పు**

**ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై గణనీయ ప్రభావం**

ప్రపంచ దేశాలపై టారిఫ్‌లతో వాణిజ్య యుద్ధానికి దిగిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌నకు గట్టి ఎదురుదెబ్బ తగలింది. ఆయనకు అమెరికా సుప్రీంకోర్టు షాకిచ్చింది. ప్రపంచవ్యాప్తంగా విధించిన భారీ టారిఫ్‌లను న్యాయస్థానం శుక్రవారం రద్దు చేసింది. అత్యవసర పరిస్థితుల కోసం రూపొందించిన 1977 నాటి అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక శక్తుల చట్టం (ఐఈఈపీఏ) చట్టాన్ని ఉపయోగించి విధించిన ఈ టారిఫ్‌లను న్యాయస్థానం తప్పుబట్టింది.

మిగతా 2లో...



# హైదరాబాద్‌లో వార్ రూమ్ ఏర్పాటుకు సిద్ధం

**ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో సిఎం రేవంత్ రెడ్డి**

**సాంకేతిక విప్లవంలో ఇదో అంకం**

**మానవ మేధస్సుకు సవాల్ విసిరేలా ఎఐ**

**ఎఐలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి**

**ఏఐ రంగంలో అవకాశాలు అందిపుచ్చుకోవాలి**



న్యూఢిల్లీ**ఫిబ్రవరి 20ప్రజావినికిడి ,**

గతంలో పారిశ్రామిక విప్లవం వచ్చింది. ఇప్పుడు సాఫ్ట్‌వేర్ విప్లవం నడుస్తోందని, అందులో భాగమే ఏఐ విప్లవమని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ రంగంలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి. ఏఐ అభివృద్ధి కోసం ప్రత్యేకమైన వార్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు.. ఏఐ వార్ రూమ్ కోసం హైదరాబాద్ ఎంతో అనువైన ప్రదేశం. హైదరాబాద్‌లో ఏఐ వర్శిటీని ఇప్పటికే సకల వసతులతో ఏర్పాటు చేశామని అన్నారు. ఢిల్లీలో నిర్వహించిన ఏఐ సమ్మిట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం పాల్గొని ప్రసంగించారు. మిగతా 2లో...

## చొక్కాలు విప్పి కాంగ్రెస్ నిరసన

### ఢిల్లీ ఏఐ సమ్మిట్‌లో ఉద్రిక్తత...

**భారత్ మండపంలో ఏఐ సదస్సులో యూత్ కాంగ్రెస్ ఆందోళన**

**నిరసనకారులను అదుపులోకి తీసుకున్న భద్రతా సిబ్బంది**

**ఘటనపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసుల వెల్లడి**




2లో.

## తిరుమల లడ్డూ కల్తీపై ఏకసభ్య కమిషన్...

**45 రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం**

**లడ్డూ ప్రసాదం కల్తీపై ఏపీ ప్రభుత్వం సీరియస్**

**విచారణకు రిటైర్డ్ ఐఏఎస్ దినేశ్‌కుమార్‌తో ఏకసభ్య కమిషన్**

**సిట్ నివేదిక తర్వాత మరిన్ని వివరాల కోసం లోతైన దర్యాప్తు**



2లో.

## టోల్ ప్లాజాల్లో నగదు చెల్లింపులు బంద్..



**ఏప్రిల్ 1 నుంచి కొత్త విధానం!**

**ఇకపై ఫాస్టాగ్, యూపీఐ ద్వారా మాత్రమే టోల్ రుసుముల వసూలు**

**98 శాతానికి పైగా ఫాస్టాగ్ వినియోగంతో డిజిటల్ చెల్లింపుల వైపు మొగ్గు**

**ట్రాఫిక్ జామ్‌ల తగ్గింపు, సమయం ఆదా లక్ష్యంగా కేంద్రం కీలక నిర్ణయం**

జాతీయ రహదారులపై ప్రయాణించే వారికి ఇది అత్యంత కీలకమైన అప్‌డేట్. దేశవ్యాప్తంగా ఉన్న టోల్ ప్లాజాల్లో నగదు రూపంలో రుసుము చెల్లించే విధానానికి స్వస్తి పలకాలని కేంద్ర ప్రభుత్వం గట్టిగా యోచిస్తోంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే, 2026 ఏప్రిల్ 1వ తేదీ నుంచి టోల్ ప్లాజాల వద్ద నగదు చెల్లింపులు పూర్తిగా రద్దు కానున్నాయి మిగతా 2లో...

## పంటుల ఎండుతున్నా ఎందుకు పట్టించుకోరు

**దేవాదుల మోటర్లు ఎందుకు ఆగిపోయాయి**

**రైతుభరోసాపై ఇంకా తాత్సారం ఎందుకు**

**దేవాదుల పంప్‌హౌజ్ వద్ద మీడియాతో హరీష్ రావు**



వరంగల్,**ఫిబ్రవరి 20 ప్రజావినికిడి ,**

అన్నదాతల సమస్యలు పరిష్కరించడంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. దేవాదుల ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు నీరు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు. రైతులపై పగబట్టారా..? అంటూ ఫైర్ అయ్యారు.

## ఏప్రిల్‌లో ఎస్ఐఆర్ ప్రారంభం

**పారదర్శకంగా ఓటరు జాబితా సవరణ చేపడదాం: సీఈఓ సుదర్శన్‌రెడ్డి**



హైదరాబాద్, **ఫిబ్రవరి 20ప్రజావినికిడి ,**

తెలంగాణలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ ఏప్రిల్‌లో ప్రారంభమవుతుందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియను ఎటువంటి లోపాలు తలెత్తకుండా.. అత్యంత పారదర్శకంగా చేపడదామని, ఎన్నికల విభాగాలు ప్రత్యేక దృష్టి నిలపాలని అధికారులను ఆదేశించారు. సీఈవో కార్యాలయం నుంచి శుక్రవారం మెదక్, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి, రంగారెడ్డి, హైదరాబాద్**మిగతాది** 2లో.

## కౌన్సిల్‌లో రగడ

### మండలిలలో దేవుడి ఫోటోల ప్రదర్శన

**వైకాపా తీరుపై అధికార కూటమి ఆగ్రహం**

**-ఛైర్మన్ పోడియం వద్ద వైసిపి సభ్యుల నిరసన**

**వరుస వాయిదాల తరవాత మండలి సోమవారానికి వాయిదా**

అమరావతి,

**ఫిబ్రవరి 20 ప్రజావినికిడి ,**

దేవుడి అంశం శాసనమండలిని కుదిపేసింది. శ్రీ వేంకటేశ్వరస్వామి ఫొటోలతో వైసీపీ సభ్యులు సభలో నిరసనకు దిగడం తీవ్ర గందరగోళానికి దారి తీసింది. ఈ క్రమంలో సభ వాయిదా పడగా.. కాసేపటికి తిరిగి మొదలైంది. అయితే వైసీపీ క్షమాపణలు చెప్పాలని టీడీపీ డిమాండ్ చేయగా... తాము దేవుడిని అవమానించలేదంటూ 2లో...



## 300 బిలియన్ డాలర్లు..

**ఏఐలో భారీగా పెట్టుబడులు**

**ఏఐ ఇంపాక్ట్ సదస్సులో పలు ఒప్పందాలు**



న్యూఢిల్లీ, **ఫిబ్రవరి 20 ప్రజావినికిడి ,**

ఢిల్లీలో ఏఐ ఇంపాక్ట్ సదస్సు సందర్భంగా భారత్‌కు భారీగా పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయి. కృత్రిమ మేధలో 200 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఇక భారత్‌తో పాటు విదేశీ ప్రభుత్వాలు అంగీకరించినవి కూడా కలిపితే ఆ పెట్టుబడుల విలువ మొత్తం 300 బిలియన్ డాలర్లకు పైగా ఉంటుందని తెలిపాయి. ఇవన్నీ ఐదు నుంచిమిగతా 2లో...

## ఏపీలో క్వాంటం ఎకోసిస్టం..!



**భవిష్యత్‌లో అమరావతి క్వాంటమ్‌పై చర్చిస్తారు**

**పలు సంస్థలతో ఎంఓయూలు కుదుర్చుకున్న ఎపి ప్రభుత్వం**

న్యూఢిల్లీ,**ఫిబ్రవరి 20 ప్రజావినికిడి ,**

అమరావతి క్వాంటం వ్యాలీ గురించి ప్రపంచమంతా మాట్లాడే రోజు సమీప భవిష్యత్‌లో వస్తుందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రపంచానికి క్వాంటం కంప్యూటింగ్‌కు సంబంధించిన పరికరాలను కూడా తయారు చేసేలా క్వాంటం ఎకోసిస్టమ్‌కు రూపకల్పన చేసినట్లు తెలిపారు.ఏపీలో స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడిటెక్ పార్క్‌లాంటి ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఉన్నాయని వివరించారు. ఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026లో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ప్రపంచ క్వాంటమ్ - ఏఐ రంగాలకు చెందిన దిగ్గజ సంస్థల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐబీఎం సహా వివిధ ప్రముఖ సంస్థలతో సీఎం చంద్రబాబు మిగతా 2లో...

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ఏపీలో క్వాంటం ఎకోసిస్టం..!




...లో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుంది. డీప్ టెక్నాలజీ రంగంలో మరింత ముందుకెళ్లేలా తమ ప్రభుత్వం దృష్టి సారిస్తోందని చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఏపీలో స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్‌టెక్ పార్క్ లాంటి ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ రంగాల్లో పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్షించటంతో పాటు.. క్వాంటం ఎకో సిస్టంను తీర్చిదిద్దుతున్నామని వివరించారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం నిర్వహిస్తున్న కృత్రిమ మేథస్సు ద్వారా పోటీతత్వం అంశంపై జరుగుతున్న రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌కు సీఎం చంద్రబాబు హాజరై.. తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్, వరల్డ్ ఎకనామిక్ ఫోరం సీఈఓ బోర్గే బ్రెండేతో కలిసి పాల్గొన్నారు. సమీప భవిష్యత్‌లో అమరావతి క్వాంటం వ్యాలీ గురించి ప్రపంచం అంతా మాట్లాడే రోజు వస్తుందని చెప్పుకొచ్చారు. గూగుల్ లాంటి సంస్థల రాకతో ఏపీలోని విశాఖపట్నం ఏఐ డేటా హబ్‌గా మారుతుందని తెలిపారు. ప్రపంచానికి క్వాంటం కంప్యూటింగ్‌కు సంబంధించిన పరికరాలను కూడా తయారు చేసేలా క్వాంటం ఎకో సిస్టం రూపకల్పన చేస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టాలన్న ఆకాంక్షతో ప్రధాని నరేంద్రమోదీ పనిచేస్తున్నారని.. దేశం దాన్ని సాధించి తీరుతుందని అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అద్భుతాలను సాధిస్తుందనే విశ్వాసం తమకు ఉందని చెప్పుకొచ్చారు. పౌరులందరికీ ప్రయోజనం కలిగేలా సావరిన్ ఏఐని వినియోగించేందుకు ప్రభుత్వ పరంగా ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. డీప్ టెక్నాలజీ రంగంలో మరింత ముందుకెళ్లేలా ఏపీ దృష్టి సారిస్తోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఏపీలో క్వాంటమ్ - ఏఐ రంగాల్లో నైపుణ్యాభి వృద్ధి, మౌలిక వసతుల అభివృద్ధి కల్పించే దిశగా ఏడు ఒప్పందాలు కుదుర్చుకుంది సర్కార్. ఏపీని క్వాంటమ్ - ఏఐ హబ్‌గా తీర్చిదిద్దడం... అమరావతిలోని క్వాంటమ్ వ్యాలీకి జాతీయ, అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చేలా ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది. భవిష్యత్ టెక్నాలజీని అందిపుచ్చుకునేలా విద్యార్థులు, యువతకు ఏఐ - క్వాంటమ్ రంగాల్లో శిక్షణ, ప్రభుత్వ శాఖల్లో ఏఐ - క్వాంటమ్ వినియోగం, టెక్నాలజీ ద్వారా ప్రజలకు సేవలను సులభతరం చేయడం వంటి అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. క్వాంటమ్, ఏఐలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసేందుకు యూనైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ కంప్యూటింగ్ సెంటర్ తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. అమరావతి క్వాంటమ్ వ్యాలీలో ఈ ఏడాది చివరి నాటికి ఏఐ క్వాంటమ్ ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటు చేసేలా కార్యాచరణ.ఏఐ - క్వాంటమ్ డిజిటల్ ఎంబసీగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను తీర్చిదిద్దేలా ప్రణాళికలు. రాష్ట్ర ప్రభుత్వంతో జరిగిన ఒప్పందం కార్యక్రమానికి యూఎన్ఐసీసీ డైరెక్టర్ సమీర్ చౌహాన్ సహా ఆ సంస్థ ప్రతినిధులు హాజరయ్యారు.

# హైదరాబాద్‌లో వార్ రూమ్ ఏర్పాటుకు సిద్ధం

**(మొదటి పేజి తరువాయి)**

మానవ చరిత్రలో అగ్ని, చక్రం, వ్యవసాయం, విద్యుత్, ఇంటర్నెట్ వంటి ఆవిష్కరణలు ప్రపంచాన్ని ఎలా మార్చాయో ప్రస్తావించారు. ఏఐ కూడా అలాంటి విప్లవాత్మక సాంకేతికతేనని, ఇది కేవలం ఇంకొక టెక్నాలజీ కాదని, మానవ పరిణామ క్రమంలో అత్యంత శక్తివంతమైన మలుపని అభివర్ణించారు. మునుపటి యంత్రాల మాదిరిగా కాకుండా ఏఐ స్వయంగా నేర్చుకోగలదని, విశ్లేషించ గలదని, నిర్ణయాలు తీసుకోగలదని పేర్కొన్నారు. రోబోటిక్స్‌తో కలిసినప్పుడు యంత్రాలు మానసిక మేథస్సుతో పాటు శారీరక సామర్థ్యాన్ని కూడా పొందుతున్నాయని వివరించారు. ప్రపంచ ఏఐ పోటీ ఇప్పటికే ప్రారంభమైందని.. కొన్ని దేశాలు, కంపెనీలు ముందంజలో ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఏఐ రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయి. వాటిని భారత్ అందిపుచ్చుకోవాలి. ఏఐలో స్టార్టప్‌లను ప్రోత్సహించాలి. ప్రతి ఆరు నెలలకోసారి హైదరాబాద్ వంటి ప్రదేశంలో ఏఐ సదస్సులు జరగాలని రేవంత్ అన్నారు. ప్రపంచంలోని టెక్నాలజీ దిగ్గజాలన్నీ ఈ సదస్సుకు వచ్చాయని, ఆలోచనలే మన జీవితాలను మార్చివేస్తాయని చెప్పారు. మనిషి అత్యున్నత ఆవిష్కరణ అయిన ఏఐ ఫలితాలు మన కోసం చూస్తున్నాయి. మనిషి కంటే ఏఐకి ఎక్కువ తెలివితేటలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం యావత్ ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో భారత్ ముందంజలో నిలవాలంటే కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేక ఏఐ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఏఐ వినియోగం, నియంత్రణ, చట్టపరమైన మార్గదర్శకాలు, జాతీయ భద్రత వంటి అంశాలను సమగ్రంగా నిర్వహించేందుకు ప్రత్యేక వ్యవస్థ అవసరమని సీఎం స్పష్టం చేశారు. గత పారిశ్రామిక విప్లవాల సమయంలో జరిగిన అవకాశ నష్టాలను గుర్తు చేస్తూ, ఈసారి భారత్ అలాంటి తప్పిదం చేయకూడదని హెచ్చరించారు. సేవలు, సాఫ్ట్‌వేర్ రంగాల్లో విజయం సాధించిన భారత్, ప్రపంచ స్థాయి కోర్ టెక్నాలజీ ఉత్పత్తుల్లో కూడా నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ పరిణామాలను నిశితంగా పర్యవేక్షించేందుకు కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతో జాతీయ ఏఐ వార్ రూమ్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. కేంద్రం అనుమతిస్తే హైదరాబాద్‌లో అలాంటి వార్ రూమ్ నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రపంచ స్థాయి పరిశోధనలకు ఊతమిచ్చే ఏఐ యూనివర్సిటీని దేశంలో స్థాపించాలని సూచించారు. ఏఐ విస్తరణ నేపథ్యంలో ఉపాధిపై ఉద్భవిస్తున్న ఆందోళనలను ప్రస్తావిస్తూ.. కొన్ని రంగాల్లో ఉద్యోగ నష్టాలు సంభవించవచ్చని పేర్కొన్నారు. అయితే సరైన రీస్కిల్లింగ్, అప్-స్కిల్లింగ్ చర్యల ద్వారా ఏఐ వల్ల సృష్టించబడే కొత్త అవకాశాలు మరింత విస్తృతంగా ఉంటాయని అభిప్రాయపడ్డారు. యువతను ఏఐ - ఆధారిత భవిష్యత్తుకు సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు.స్టార్టప్‌లకు మద్దతు కల్పించేందుకు జాతీయ ఏఐ నిధి ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. దేశవ్యాప్తంగా ఏఐ ఆవిష్కరణలకు కేంద్రంగా నిలిచే 'ఏఐ స్టార్టప్ విలేజ్'ను తెలంగాణలో ఏర్పాటు చేయడానికి రాష్ట్రం సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఏఐ రంగంలో విధానాలు, చట్టాలు, నైతిక ప్రమాణాలకు మార్గనిర్దేశర చేసే అత్యున్నత సంస్థగా ఇండియా ఏఐ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు.సామాజిక న్యాయం, పేదరిక నిర్మూలన, ప్రజా సేవల మెరుగుదల, జాతీయ భద్రతకు తోడ్పడేలా.. ఏఐ అభివృద్ధి ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. బాధ్యతాయుతమైన, సమ్మిళిత, భవిష్యత్ దృష్టితో కూడిన ఏఐ వ్యవస్థను నిర్మించేందుకు ప్రపంచ నిపుణులు, సంస్థలు కలిసి పనిచేయాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ మార్పు యుగంలో భారత్ నాయకత్వం వహించాల్సిన సమయం ఇదేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

# ఏప్రిల్‌లో ఎస్ఐఆర్ ప్రారంభం

**(మొదటి పేజి తరువాయి)**

జిల్లాల సహాయ ఎన్నికల నమోదు అధికారులకు (ఏఈఆర్ఓలు) ఆన్‌లైన్ వేదికగా శిక్షణ నిర్వహించారు. ఇందులో ఓటరు జాబితాల తయారీ, నవీకరణ, నిర్వహణ అంశాలపై, అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాల్లో చేర్చడం, అనర్హుల పేర్లను తొలగించడం, వివరాల సవరణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటరు జాబితాల స్వచ్ఛతను కాపాడటంలో ఏఈఆర్ఓల పాత్ర కీలకమని, తెలంగాణలో చేపట్టనున్న ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఆయా విభాగాలు సన్నద్ధం కావాలని తెలిపారు. ఈ సవరణ ప్రక్రియలో అత్యాధునిక సాంకేతికత వినియోగించనున్నామని, ఇందులో భాగంగా వచ్చే ఫిర్యాదులు, అభ్యంతరాలను వేగవంతంగా పరిశీలించాలని చెప్పారు. ఓటరు జాబితాను సమగ్రంగా రూపొందించడంతోపాటు ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ఈ శిక్షణ కార్యక్రమాలు దోహదం చేస్తాయని తెలిపారు. రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన కార్యక్రమాలను వేగవంతం చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) ఆదేశించినట్లు సీఈఓ పేర్కొన్నారు.

# చొక్కాలు విప్పి కాంగ్రెస్ నిరసన

**ఫిబ్రవరి 20 ప్రజావినికిడి ,**

ఢిల్లీలోని భారత్ మండపంలో శుక్రవారం యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు కలకలం సృష్టించారు. 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026' జరుగుతున్న సమయంలో, కొందరు కార్యకర్తలు హఠాత్తుగా చొక్కాలు విప్పి ప్రధాని మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో సదస్సులో కొద్దిసేపు గందరగోళం నెలకొంది.నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం వంటి అంశాలను ప్రస్తావిస్తూ కార్యకర్తలు నిరసనకు దిగారు. 'పీఎం ఈజ్ కాంప్రమైజ్డ్' అంటూ పెద్దగా నినాదాలు చేస్తూ, సమ్మిట్ బోర్డు ముందు నిలబడి గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నించారు. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది వెంటనే రంగంలోకి దిగి, ఆందోళనకారులను బలవంతంగా బయటకు పంపించి, అదుపులోకి తీసుకున్నారు. వారిని తిలక్ మార్గ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.అంతర్జాతీయ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు పాల్గొన్న ఈ ఉన్నతస్థాయి సదస్సులో భద్రతను దాటుకుని కార్యకర్తలు ఎలా లోపలికి వచ్చారనే దానిపై అధికారులు ఆరా తీస్తున్నారు. ఈ నిరసనకు సంబంధించిన వీడియోలను యూత్ కాంగ్రెస్ తమ 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేసింది. ప్రభుత్వం జాతీయ ప్రయోజనాల కంటే కార్పొరేట్ శక్తులకే ప్రాధాన్యత ఇస్తోందని యూత్ కాంగ్రెస్ ఒక ప్రకటనలో ఆరోపించింది.

ఈ ఘటన తర్వాత భారత్ మండపం వద్ద భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. కాగా, ఈ సదస్సును రాహుల్ గాంధీ గతంలోనే ఒక 'ప్రచార కార్యక్రమం'గా విమర్శించిన విషయం తెలిసిందే. అంతర్జాతీయ వేదికపై ఇలాంటి నిరసనలు సరికాదని అధికార పార్టీ నేతలు విమర్శించగా, ఇది తమ నిరసన తెలిపే హక్కు అని విపక్ష నేతలు సమర్థించుకున్నారు

# తిరుమల లడ్డూ కల్తీపై ఏకసభ్య కమిషన్...

**విచారణకు రిటైర్డ్ ఐఏఎస్ దినేశ్‌కుమార్‌తో ఏకసభ్య కమిషన్**

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. ఈ కుంభకోణంపై లోతైన విచారణ జరిపేందుకు విశ్రాంత ఐఏఎస్ అధికారి దినేశ్‌కుమార్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్‌ను నియమించింది. విచారణను 45 రోజుల్లో పూర్తి చేసి, ప్రభుత్వానికి సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

కోట్లాది భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్న ఈ సున్నితమైన అంశంలో అసలు నిజాలను నిగ్గు తేల్చేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. లడ్డూ కల్తీ వెనుక ఉన్న అసలు సూత్రధారులు, బాధ్యులను గుర్తించడమే లక్ష్యంగా ఈ కమిషన్ పనిచేయనుంది. ఈ వ్యవహారంపై గతంలో సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సీబీఐ ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఒక నివేదికను సమర్పించింది.అయితే, సిట్ నివేదికలోని కొన్ని అంశాలపై మరింత స్పష్టత అవసరమని, కుట్ర వెనుక ఉన్న ప్రధాన వ్యక్తులను గుర్తించాల్సి ఉందని ప్రభుత్వం భావించింది. ఈ నేపథ్యంలోనే లోతైన దర్యాప్తు కోసం ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేసింది. దేశవ్యాప్తంగా భక్తుల్లో ఆందోళన రేకెత్తించిన ఈ ఘటనపై పారదర్శక విచారణ జరిపి, దోషులను కఠినంగా శిక్షిస్తామని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి. కమిషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టనున్నారు.

# కౌన్సిల్‌లో రగడ

**(మొదటి పేజి తరువాయి)**

వైసీపీ ఎమ్మెల్సీల ఆందోళనతో మరోమారు వాయిదా పడింది. శుక్రవారం ఉదయం వైసీపీ ఇచ్చిన వాయిదా తీర్మాలను ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు తిరస్కరించడంతో.. ఆ పార్టీ ఎమ్మెల్సీలు స్పీకర్ పోడియంను చుట్టుముట్టి నిరసన చేపట్టారు. వేంకటేశ్వర స్వామి ఫొటోలతో ఆందోళనకు దిగారు. వైసీపీ తీరును మంత్రి పయ్యావుల కేశవ్ తప్పుబట్టారు. వైసీపీ సభ్యుల ఆందోళనతో సభ వాయిదా పడింది. తిరిగి కొద్దిసేపటికి సభ మొదలైనా.. మరోమారు కూటమి సభ్యులు ఆందోళనకు దిగారు. ఛైర్మన్ పోడియం వద్దకు వెళ్లి.. దేవుడిని అవమానించిన వైసీపీ సభ్యులు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దేవదేవుడిని వైసీపీ సభ్యులు అవమానించారంటూ కూటమి సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే.. దేవుడిని తాము అవమానించలేదంటూ వైసీపీ ఎమ్మెల్సీలు పోడియం వద్దకు వచ్చారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. వెంటనే మండలి సమావేశాన్ని ఛైర్మన్ సోమవారానికి వాయిదా వేశారు.

# 300 బిలియన్ డాలర్లు..

ఏడేళ్ల వ్యవధిలో కార్యరూపం దాల్చే అవకాశం ఉంది. వీటిలో 70 బిలియన్ డాలర్లు గతంలోనే నిశ్చయమైనవి కాగా, 90 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఇటీవల ప్రకటించారు. ఇవన్నీ కూడా ఏఐ మౌలిక సదుపాయాలు, డేటా సెంటర్లు, కంప్యూటింగ్ సామర్థ్యం పెంపునకు సంబంధించినవే. రిలయన్స్ కంపెనీ ఒక్కటే వచ్చే ఏడేళ్లలో ఏఐ, డేటా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో సుమారు 110 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనున్నట్లు ఈ ఏడాది ప్రారంభంలో తెలిపింది. ఇక అదానీ గ్రూప్ 2035 నాటికి 150 బిలియన్ డాలర్లను పునరుత్పాదక ఆధారిత ఏఐ డేటా సెంటర్లు, దానికి అనుబంధ విభాగాల్లో పెట్టుబడులు పెడుతుంది. ఇక మైక్రోసాఫ్ట్ 2030 నాటికి గ్లోబల్ సౌత్‌లో 50 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టడానికి నిర్ణయించుకోగా, దానిలో 17.5 బిలియన్ డాలర్లు భారత్‌కే కేటాయించింది

# పంటుల ఎండుతున్నా ఎందుకు పట్టించుకోరు

**(మొదటి పేజి తరువాయి)**

...నీసం కాలువలు కూడా తవ్వలేకపోయారని మండిపడ్డారు. వరంగల్ జిల్లాలో హరీశ్‌రావు శుక్రవారం పర్యటించారు. దేవన్నపేట పంప్‌హౌస్ దగ్గర దేవాదుల మోటార్లని పరిశీలించాక మీడియాతో మాట్లాడారు. మోటార్లు ఎందుకు ఆగాయంటూ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. గోదావరిలో నీరు వృథాగా పోతున్నా... దేవన్నపేటలో మూడు మోటార్లు పది రోజులుగా ఎందుకు పని చేయడం లేదని ప్రశ్నించారు. గతంలో మంత్రులు వచ్చి మోటార్లు ప్రారంభిస్తామని చెప్పి.. చివరకు ప్రారంభించకుండా వెళ్లారని దుయ్యబట్టారు. రైతులపై పగబట్టారా..?, కనీసం కాలువలు కూడా తవ్వలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పుడు 60వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని చెప్పుకొచ్చారు. దేవాదుల ప్రాజెక్టులో అతి పొడవైన, లోతైన పంప్ హౌస్ దేవన్నపేట అని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలోనే దేవాదుల థర్డ్ ఫేస్ పూర్తి చేశామని హరీశ్‌రావు ప్రస్తావించారు. నాడు దేవాదులపై కాంగ్రెస్ చిన్నచూపు చూస్తే... కేసీఆర్ అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టు పూర్తి చేశారని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో దేవాదుల ఆయకట్టును 3లక్షల 17వేల ఎకరాలకు పెంచామని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్ల లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కార్.. వరంగల్ జిల్లా రైతాంగం నోరుకొడుతోందని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో దేవాదులపై రూ.7,300 కోట్లు ఖర్చు చేశామని, 80శాతం ప్రాజెక్టు పూర్తి చేశామని చెప్పుకొచ్చారు. 2026 మార్చి కల్లా దేవాదుల పూర్తి చేస్తామని మంత్రులు చెప్పారని... ఇప్పటికీ పైసా పని కూడా చేయలేదని నిలదీశారు. పెద్ద పెద్ద డైలాగులు కొట్టిన మంత్రులు ఎక్కడికి పోయారని హరీశ్‌రావు నిలదీశారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు అన్నివిధాలా అండగా నిలిస్తే కాంగ్రెస్ సర్కార్ మాత్రం ఏమీ పట్టనట్టుగా ఉంటోందని ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. తమ హయాంలో దేవాదుల ప్రాజెక్టు మీద రూ.7,300 కోట్లు ఖర్చు పెట్టి 80 శాతం పనులు పూర్తి చేశామని పేర్కొన్న ఆయన రేవంత్ ప్రభుత్వం కనీసం రూ.2 వేల కోట్లు కూడా ఖర్చు చేసేందుకు సిద్ధంగా లేదని మండిపడ్డారు.'కేసీఆర్ పాలనలో మేము దేవాదుల ప్రాజెక్టుకు ప్రాధాన్యమిచ్చాం.

# టోల్ ప్లాజాల్లో నగదు చెల్లింపులు బంద్..

**(మొదటి పేజి తరువాయి)**

. ఆ తర్వాత టోల్ రుసుములను కేవలం ఫాస్టాగ్ లేదా యూపీఐ వంటి డిజిటల్ మార్గాల ద్వారానే చెల్లించాల్సి ఉంటుంది. ఈ మేరకు రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ సంకేతాలు ఇచ్చింది.

ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి, టోలింగ్ ప్రక్రియను అత్యంత సమర్థవంతంగా, పారదర్శకంగా మార్చడమే ఈ ప్రతిపాదన ముఖ్య ఉద్దేశమని ప్రభుత్వం స్పష్టం చేసింది. గత కొన్నేళ్లుగా ఫాస్టాగ్ వినియోగం అనూహ్యంగా పెరిగింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 98 శాతానికి పైగా వాహనదారులు ఫాస్టాగ్ ద్వారానే టోల్ చెల్లిస్తున్నారు. ఈ విజయమే నగదు రహిత విధానం వైపు అడుగులు వేయడానికి ప్రభుత్వానికి ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది. ఫాస్టాగ్‌తో పాటు, దేశంలోని అన్ని టోల్ ప్లాజాల్లో యూపీఐ ద్వారా చెల్లించే సౌకర్యం కూడా అందుబాటులో ఉంది. ఇది ప్రయాణికులకు తక్షణ చెల్లింపునకు మరో మార్గాన్ని అందిస్తోంది.ప్రస్తుతం, వాహనం విండ్‌స్క్రీన్‌పై అతికించిన ఫాస్టాగ్ స్టిక్కర్ ద్వారా టోల్ ప్లాజా వద్ద ఆగకుండానే రుసుము ఆటోమేటిక్‌గా ఖాతా నుంచి కట్ అవుతోంది. ఈ విధానం దేశంలోని అన్ని జాతీయ రహదారులతో పాటు, 100కి పైగా రాష్ట్ర రహదారుల టోల్ ప్లాజాల్లో విజయవంతంగా అమలవుతోంది. ఇప్పటికే ప్రభుత్వం డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటోంది. ఫంక్షనల్ ఫాస్టాగ్ ఉండి కూడా నగదు చెల్లిస్తే రెట్టింపు రుసుము, యూపీఐ ద్వారా చెల్లిస్తే 1.25 రెట్లు రుసుము వసూలు చేస్తున్నారు.

తాజా ప్రతిపాదన అమలైతే, టోల్ ప్లాజాల వద్ద వాహనాల రద్దీ, ట్రాఫిక్ జామ్‌లు గణనీయంగా తగ్గుతాయి. ప్రయాణికులకు విలువైన సమయం ఆదా అవుతుంది. టోల్ ఆపరేటర్లకు నిర్వహణ ఖర్చులు తగ్గడంతో పాటు, టోల్ వసూళ్లలో ఆడిట్ నియంత్రణ మరింత సులభతరం అవుతుంది. నగదుపై ఆధారపడటాన్ని పూర్తిగా తగ్గించి, టోలింగ్ వ్యవస్థను 100 శాతం డిజిటలైజ్ చేయడమే లక్ష్యమని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ తెలిపింది. ఈ ప్రతిపాదనకు ఆమోదముద్ర పడితే, 2026 ఏప్రిల్ నుంచి జాతీయ రహదారులపై ప్రయాణం పూర్తిగా క్యాష్‌లెస్ అనుభవంగా మారనుంది.

# సుంకాలు చట్టవిరుద్ధం

**(మొదటి పేజి తరువాయి)**

6-3 మెజారిటీతో ఈ తీర్పునిచ్చింది. దిగుమతి పన్నులు విధించడం అధ్యక్షుడి అధికార పరిధిని మించిందని న్యాయమూర్తులు స్పష్టం చేశారు. ఇప్పటికే దిగువ కోర్టు ఇచ్చిన తీర్పును చీఫ్ జస్టిస్ జాన్ రాబర్ట్స్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు బెంచ్ సమర్థించింది. అధ్యక్షుడు అసాధారణ అధికారాన్ని వినియోగించాలంటే.. కాంగ్రెస్ స్పష్టమైన అనుమతి చూపాలని వివరించింది.

వాషింగ్టన్ : ట్రంప్ పాలనలో ఐఈఈపీఏ చట్టాన్ని ఆధారంగా చేసుకొని ప్రధాన వాణిజ్య భాగస్వాములపై భారీ టారిఫ్‌లను అమెరికా విధించింది. ఈ చట్టం సాధారణంగా ఆంక్షల కోసం ఉపయోగిస్తుండగా.. డోనాల్డ్ ట్రంప్ మాత్రం తొలిసారిగా దీనిని టారిఫ్‌ల కోసం వినియోగించారు. ఈ టారిఫ్‌ల కారణంగా ప్రభావితమైన వ్యాపారసంస్థలు, డెమోక్రటిక్ పార్టీ పాలిత 12 రాష్ట్రాలు కలిసి ఈ కేసును దాఖలు చేశాయి. అధ్యక్షుడు ట్రంప్ తన రెండో పదవీకాలంలో ప్రారంభించిన గ్లోబల్ ట్రేడ్‌వార్‌లో టారిఫ్‌లు ప్రధాన ఆయుధంగా మారాయి. భారత్ కూడా ఈ టారిఫ్‌ల బారిన పడింది. అమెరికా ఒత్తిడితో రష్యా నుంచి చమురు కొనుగోళ్లను నిలిపివేయాల్సిన పరిస్థితి భారత్‌కు ఏర్పడింది. ట్రంప్ విధించిన సుంకాలకు భయపడి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అమెరికా డిమాండ్లు, ప్రతిపాదనలకు తలొగ్గిందని ఇప్పటికే భారత్‌లోని ప్రతిపక్ష పార్టీలు విమర్శిస్తున్న విషయం తెలిసిందే.

## ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ఎఫెక్ట్

అయితే అమెరికా సుప్రీంకోర్టు నిర్ణయం అమెరికా వాణిజ్య విధానాలపై మాత్రమే కాకుండా ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై కూడా గణనీయమైన ప్రభావం పడే అవకాశాలున్నాయని వాణిజ్య నిపుణులు, విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ట్రంప్ టారిఫ్ చర్యలతో 175 బిలియన్ డాలర్లకు పైగా ఆదాయం వచ్చినట్టు ఆర్థిక విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అయితే కోర్టు తీర్పు నేపథ్యంలో ట్రంప్ యంత్రాంగం ఆ మొత్తంలో పెద్ద భాగాన్ని తిరిగి చెల్లించాల్సి వచ్చే అవకాశం ఉంది. అమెరికా ట్రెజరీ డేటా ప్రకారం.. 2025 ఆర్థిక సంవత్సరంలో కస్టమ్స్ డ్యూటీల ద్వారా 195 బిలియన్ డాలర్ల రికార్డు వసూళ్లు నమోదయ్యాయి. ట్రంప్ తీసుకున్న చర్యలతో ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలతో అమెరికాకు ఉన్న వాణిజ్య సంబంధాలు కూడా దెబ్బతిన్నాయి. టారిఫ్‌లను ఆయుధంగా వాడి.. పలు దేశాలపై ఆధిపత్యం చలాయించే చర్యలకు ట్రంప్ దిగారు. మరోపక్క ఆర్థిక మార్కెట్లు అస్థిరతకు గురయ్యాయి. కాగా ఈ తీర్పు ద్వారా అధ్యక్షుడి అధికారాల పరిమితులపై సుప్రీంకోర్టు స్పష్టతనిచ్చినట్టుగా న్యాయనిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## భారత్‌పై ప్రభావం

ట్రంప్ ప్రకటించిన టారిఫ్‌ల ప్రభావానికి గురైన దేశాల్లో భారత్ కూడా ఒకటి. అమెరికా-భారత్ ద్వైపాక్షిక వాణిజ్యం ఏడాదికి 190 బిలియన్ డాలర్లకు పైగా ఉంది. భారత్.. అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు, మెడికల్ పరికరాలు, మోటార్ సైకిళ్లపై అధిక సుంకాలు విధిస్తోందని విమర్శించారు. అలాగే ఉక్రెయిన్ యుద్ధ సమయంలో రష్యా చమురు కొనుగోళ్లను కూడా ఆయన ప్రస్తావిం చారు. దానిని ఆపేయాలంటూ పలుమార్లు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో భారత ఔషధ, టెక్స్‌టైల్, ఐటీ రంగాల ఎగుమతిదారులు ఆందోళనకు గురయ్యారు. అయితే సుప్రీంకోర్టు తీర్పుతో తాత్కాలిక ఉపశమనం లభించినప్పటికీ.. వాణిజ్య ఉద్రిక్తతలు పూర్తిగా తగ్గేలా కనిపించడం లేదని విశ్లేషకులు భావిస్తున్నారు.

## 'ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తాం'

తాజా తీర్పు పరిస్థితుల నేపథ్యంలో అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెస్సెంట్ స్పందించారు. సుంకాల కోసం ప్రత్యామ్నాయ చట్టపరమైన మార్గాలను అన్వేషిస్తామని సంకేతాలు ఇచ్చారు. అయితే ఐఈఈపీఏ ఇచ్చినంత విస్తృత స్వేచ్ఛ ఇతర చట్టాల్లో లేదని నిపుణులు చెప్తున్నారు. అమెరికా సుప్రీంకోర్టు తీర్పుతో అధ్యక్ష అధికారాల పరిమితులపై స్పష్టత వచ్చినప్పటికీ.. అమెరికా-ప్రపంచ వాణిజ్య సంబంధాలు ఇంకా అనిశ్చితిలోనే ఉన్నాయని వివరిస్తున్నారు.

# మా ప్రయత్న లోపం ఎక్కడా లేదు..

**బీజేపీ ఐదు స్థానాల్లో గెలిచే అవకాశం ఉండే.. - బిజెపి చరిత్రలో మొదటిసారి ఒక కౌన్సిలర్ స్థానాన్ని గెలిచాం**

**బిజెపిపై చేస్తున్న విమర్శలు అర్థ రహితమే.. - షాద్ నగర్ బీజేపీ ఇన్చార్జి అందె బాబయ్య**



**ప్రజావినికిడి ,(షాద్ నగర్):**
ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలుపు కోసం చేయని ప్రయత్నం అంటూ ఏదీ లేదని శతవిధాల గెలుపుకు పోరాటం చేశామని ఇందులో భాగంగానే ఒక స్థానం గెలుపొందగా మరో రెండు స్థానాల్లో గెలు పొంచుల వరకు వచ్చి ఓటమిపాలయ్యామని షాద్ నగర్ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఇన్చార్జి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య స్పష్టం చేశారు. షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికలపై ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. బిజెపి అభ్యర్థులు బరిలో దిగిన స్థానాల్లో ఐదు స్థానాలు పూర్తిగా గెలుపుకు అవకాశం ఉందని సర్వేలో వెల్లడించబడిందని దీని ప్రకారమే వ్యూహాత్మకంగా ఎన్నికల్లో ముందుకు సాగామని తెలిపారు. పట్టణంలోని తొమ్మిదవ వార్డులో అత్యంత ప్రతిష్టాత్మకంగా వ్యవహరించి బిజెపి అభ్యర్థి ప్యాట అశోక్ సంచలన గెలుపు ఖాయం చేశాడని, అదేవిధంగా 24 వ వార్డులో అతి తక్కువ మెజార్టీతో బిజెపి అభ్యర్థిని వకుళ దేవి ఓటమిపాలైందని, 21వ వార్డులో కూడా విజయానికి దగ్గరగా వచ్చి ఓటమిపాలయ్యామని బాబయ్య పేర్కొన్నారు.పదో వార్డులో కూడా తమకు గెలుపుకు అవకాశాలు ఉండేవని, అదేవిధంగా మరొక స్థానంలో కూడా బిజెపి గెలిచేదని కాకపోతే అధికార ప్రతిపక్ష పార్టీలు డబ్బులు మంచినీళ్లలా ఖర్చు చేశారని రాత్రికి రాత్రి ఓటు బ్యాంకు మారిపోయిందని విస్మయం వ్యక్తం చేశారు.డబ్బుల పంపిణీలు ఆ రెండు పార్టీలు పోటీపడ్డాయని విమర్శించారు. తమ దేశం కోసం ధర్మం కోసం ప్రజలను బ్రతిమిలాడి ఓట్లు సంపాదించామని తమ ఓట్లు ఎంతో పవిత్రమైనవి నిజాయితీపరంగా వచ్చినవని బాబయ్య స్పష్టం చేశారు.ఎన్నికల అధికారులు వార్డులపై సరైన దృష్టి పెట్టలేదని డబ్బులు వస్తువులు ఇంకా ఇతర ఆశ చూపి అధికార ప్రతిపక్ష పార్టీలు అత్యధికంగా సీట్లు గెలిచారని ఆరోపించారు.

**అసలు విమర్శలకు అర్థం లేదు**

బిజెపి ఎంత చిత్తశుద్ధితో షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసిందని సామాన్యులకు టికెట్లు ఇచ్చి పోటికి నిలబెట్టిందని అన్నారు.చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా బిజెపికి ఒక స్థానం కైవసంతాగా మరో రెండు స్థానాలు తుడిలో తప్పిపోయాయని బాబయ్య అన్నారు. భవిష్యత్తులో బిజెపి మరింత మెరుగ్గా రాణిస్తుందని భరోసా ఇచ్చారు. కాకపోతే బిజెపిపై ఎందుకు విమర్శలు వస్తున్నాయో తనకు అర్థం కావడంలేదని తాము అన్ని వార్డుల్లో నిలబెట్టిన అభ్యర్థుల తరఫున ఇంటింటి ప్రచారం చేపట్టామని అన్నారు.పదో వార్డు అభ్యర్థిని విషయంలో కూడా తాము గట్టి పోటీ ఇచ్చామని ఎన్నికలు అయ్యాక పట్టణ అధ్యక్షుడు హరి భూషణ్ ఎందుకు పార్టీని కుచ నాయకులను విమర్శించాడు ఇప్పటికే అర్థం కాలేదని అన్నారు. స్టార్ క్యాంపెయిన్ లో భాగంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, పాలమూరు ఎంపీ డీకే అరుణ,చీకోటి ప్రవీణ్ ఇంకా పార్టీ ఇంచార్జ్ తదితరులు ఎన్నికల ప్రచారం ముమ్మరంగా నిర్వహించారని గుర్తు చేశారు.తినే పద్యంలో మా ప్రయత్నం ఎక్కడా లేదు.మరి ఎందుకు కొందరు పార్టీని విమర్శిస్తున్నారు అర్థం కాని విషయం అని అన్నారు.తను పాటించార్జ్ గా పగ్గాలు స్వీకరించాక మొట్టమొదటిసారి ఒక బీజేపీ స్థానాన్ని గెలిపించుకోగలిగాను ఇంకా మరో రెండు సీట్లు పోటాపోటీగా వచ్చాయని తమ ప్రచారం చేయకపోతే తమ పార్టీ ఉన్నతి లేకపోతే ఇవి సాధ్యపడేవా అని ప్రశ్నించారు. అనవసర విమర్శలను పట్టించుకోవద్దని ఎవరైనా ఓటమి బాధలు ఏదైనా అంటే అది కుటుంబ సభ్యులు చెప్పినట్టుగానే స్వీకరిస్తామని అందులో పెద్ద తప్పేమీ లేదని అందరూ తమ పిల్లలని అన్నారు.

# గెలిచిన వారందరూ సమర్థులే..

- **ఎమ్మెల్యేగా నేను మీ వెంటే ఉంటాను..**
- **కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, ఇండిపెండెంట్ కౌన్సిలర్లకు ఎమ్మెల్యే హామీ**
- **పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పని చేయండి..**
- **నూతన కౌన్సిలర్లకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దిశా నిర్దేశం..**
- **బాధ్యతలు తీసుకున్న మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం,వైస్ చైర్మన్ అందెమోహన్..**
- **బిఆర్ఎస్ తదితర కౌన్సిలర్లకు ప్రత్యేక శు భాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శంకర్..**
- **అంగరంగ వైభవంగా మున్సిపల్ పాలకవర్గం బాధ్యతల స్వీకరణ కార్యక్రమం**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
ప్రస్తుతం పార్టీ ఏదైనప్పటికీ గెలిచిన వారందరూ సమర్థులే.. పార్టీలకు అతీతంగా పనిచేయండి.. యువకుల సంఖ్య ఎక్కువగా ఉంది.. మీ యువశక్తిని చాటండి.. ఎమ్మెల్యేగా నేను మీ వెన్నంటే ఉంటాను.. షాద్ నగర్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మున్సిపల్ కొత్త చైర్మన్ గా అగ్గనూరు బసవేశ్వర్,వైస్ చైర్మన్ గా అందెమోహన్ శు క్రవారం బాధ్యతలు తీసుకున్నారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే నూతన చైర్మన్, వైస్ చైర్మన్లతో పాటు కాంగ్రెస్, టిఆర్ఎస్,బిజెపి ఇండిపెండెంట్ పార్టీల కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్టీలు, నాయకులు వస్తుంటారు.. పోతుంటారు.. కానీ గెలిపించిన ప్రజలు పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా పనిచేసే తమదైన ముద్రవేయాలని అప్పుడే గెలిచినవారు సమర్థులు అవుతారని సూచించారు. బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రజలతో అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించే దిశగా బాధ్యతగా ఉండాలని హితవు చెప్పారు. కౌన్సిలర్లు అందరూ పార్టీలను పక్కనపెట్టి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు.గెలిచిన చైర్మన్ నుండి కౌన్సిలర్ దాకా అందరూ ప్రజలకు అణిగిమనిగి పని చేయాలని సూచించారు. ఎమ్మెల్యేగా తాను నిరంతరం కౌన్సిలర్లకు అండగా ఉంటానని,పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరిస్తానని వెల్లడించారు.ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఈ విషయంలో కౌన్సిలర్లకు తన సహకారాన్ని అందిస్తాడని ఆయన స్పష్టం చేశారు.రెండు పార్టీల్లో యువకులే ఉన్నారని, సమర్థవంతంగా పనిచేసే షాద్ నగర్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్ది యువసత్తాను చాటాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

**సీఎం మెచ్చారు.. అడిగింది ఇస్తారు..**

మున్సిపాలిటీ ఎన్నికల్లో షాద్ నగర్ గెలిచిన సంగతి చెప్పగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో సంతోషపడ్డారని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. వెంటనే హెచ్ఎండిఏ కమిషనర్ తో మాట్లాడి షాద్ నగర్ మున్సిపాలిటీ అభివృద్ధికి ఏం కావాలన్నా చేయాలని సూచించారని తెలిపారు.దీనిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుందామని కౌన్సిలర్లకు వెల్లడించారు. అభివృద్ధికి సహకరిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.పార్టీలు ఏవైనా ప్రజలు మాత్రం సమర్థులనే ఎన్నుకున్నారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఎన్నికలలో కాంగ్రెస్ విజయానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి శ్యామసుందర్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, కాశీనాథ్ రెడ్డి,శివ శంకర్ గౌడ్, రఘునాయక్, మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ తదితరులను ఆయన అభినందించారు. కౌన్సిలర్లు పాలన బాగుండేలా, అవినీతి రహితంగా పాలించాలని సూచించారు. అవకాశాలను అందిపుచ్చుకునేందుకు అవకాశం ఇచ్చిన ప్రజలకు ఎప్పుడు పనిచేసేందుకు సంసిద్ధులై ఉండాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. మున్సిపల్ కౌన్సిలర్లకు పాలకవర్గానికి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.





**అభినందనల సన్మానాల వెల్లువ**

షాద్ నగర్ మున్సిపల్ కొత్త పాలకవర్గం కొలువుదిరిన వేళ వారికి అభినందనలు సన్మాన సత్కారాలు భారీ ఎత్తున జరిగాయి. ఎమ్మెల్యే శంకర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి శ్యాంసుందర్ రెడ్డి శివశంకర్ గౌడ్ రఘునాయక్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ ఇంకా పార్టీ క్యాడర్ పుర ప్రముఖులు పెద్ద ఎత్తున హాజరై వారికి అభినందనలు తెలుపుతూ శాలువాలు పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. చైర్మన్ వైస్ చైర్మన్ తమ సతీమణులతో కలిసి బాధ్యతలు స్వీకరించారు. కౌన్సిలర్లు వారికి శు భాకాంక్షలు తెలియజేశారు. కుటుంబ సభ్యులతో కౌన్సిలర్లు తదితర పాలకవర్గ సభ్యులు బాధ్యతలు చేపట్టడంతో ఆనందం వెల్లివిరిసింది.

# డ్రగ్స్ రహిత తెలంగాణే లక్ష్యం

## ఎక్సైజ్ అధికారుల డైరీ ఆవిష్కరణలో మంత్రి జూపల్లి కృష్ణారావు






**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):**
మాదకద్రవ్యాల మహమ్మారిని రాష్ట్ర సరిహద్దుల వరకూ తరిమికొట్టి, తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రొహిబిషన్ & ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు.తెలంగాణ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రూపొందించిన డైరీ,క్యాలెండర్లను శుక్రవారం రవీంద్రభారతిలో మంత్రి జూపల్లి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,
డ్రగ్స్ వల్ల కలిగే సామాజిక అనర్థాలపై ఆందోళన వ్యక్తం చేశారు.మత్తు కోరల్లో చిక్కి ఎంతోమంది యువత భవిష్యత్తు నాశనమవుతోంది. ఎన్నో కుటుంబాలు చితికిపోతున్నాయితలిదండ్రుల ఆశలు అడియాశలవుతున్నాయి.ఇలాంటి అరాచక శక్తులను సమాజం నుంచి ఏరిపారేయాలి. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణే మన లక్ష్యం కావాలని స్పష్టం చేశారు.విధి నిర్వహణలో ప్రాణాలను పణంగా పెట్టి గంజాయి ముఠాను అడ్డుకునే క్రమంలో కానిస్టేబుల్ సౌమ్య మృతి చెందడం దురదృష్టకరమని మంత్రి పేర్కొన్నారు.ఆమె కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కోటి రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించిందని గుర్తు చేశారు. స్మగ్లర్ల ఆగడాలను అరికట్టడంతో పాటు అధికారుల ఆత్మరక్షణ కోసం ఎక్సైజ్ శాఖకు ఆయుధాలు ఇచ్చే అంశం ప్రస్తుతం ప్రభుత్వం పరిశీలనలో ఉంది. వారికి అవసరమైన శిక్షణ ఇచ్చి ఆయుధాలను అప్పగిస్తామని జూపల్లి ప్రకటించారు. అక్రమ మద్యం నియంత్రణ, మాదక ద్రవ్యాల నిర్మూలనకు అంకితభావంతో పని చేస్తున్న అధికారులను ఈ సందర్భంగా మంత్రి జూపల్లి అభినందించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అదనపు సయ్యద్ యాసిన్ ఖురేషీ, ఎక్సైజ్ అకాడమీ డైరెక్టర్ సురేష్ రాథోడ్,జాయింట్ కమిషనర్ (ఎన్ఫోర్స్ మెంట్ ) జి.అంజన్ రావు, డిప్యూటీ కమిషనర్ జె. హరికిషన్, ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సూర కృష్ణ,జనరల్ సెక్రటరీ చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక పూజలు

**హాజరైన మున్సిపల్ చైర్మెన్,వైస్ చైర్మన్, కౌన్సిలర్లు**

పుర ప్రముఖులు, నాయకులు, మీడియా ప్రతినిధులు




**ప్రజావినికిడి,(షాద్ నగర్):**షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించి పాలకవర్గం బాధ్యతలు చేపడుతున్న మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్,వైస్ చైర్మన్ అందేమోహన్ తదితర కౌ కౌన్సిలర్లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిషనర్ సునీతా రెడ్డి ఆధ్వర్యంలో అగ్గనూరు బసవేశ్వర్ షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ గా అందే మోహన్ వైస్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్నారు. గణపతి పూజ కార్యక్రమాలను ఘనంగా చేపట్టారు.

# మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ లను సన్మానించిన ప్రముఖ న్యాయవాది కంచి రాజగోపాల్..

**శుభాభినందనలు తెలిపిన మాజీ కౌన్సిలర్ వెంకటరామిరెడ్డి..**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ గా అగ్గనూరు బస్వం,వైస్ చైర్మన్ అందేమోహన్ లకు షాద్ నగర్ ప్రముఖ సీనియర్ న్యాయవాది కంచి రాజగోపాల్,మాజీ కౌన్సిలర్ వెంకటారామ్రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాభినందనలు తెలియజేశారు. శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఇరువురు ప్రజాప్రతినిధులను కలుసుకొని వారినీ ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించాలని వారు ఆకాంక్షించారు.

# విజయనిర్మల జయంతి వేడుకల్లో పాల్గొని నివాళులర్పించిన ఖాదర్ గోరి





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
హైదరాబాద్ లో జరిగిన విజయనిర్మల జయంతి వేడుకల్లో పాల్గొని నివాళులర్పించిన ఆల్ ఇండియా కృష్ణా మహేష్ ప్రజాసేన జాతీయ అధ్యక్షులు ఖాదర్ గోరి కొత్తపేట ఉస్మాన్ నిర్మాత సిరాజ్ పెద్ద సంఖ్యలో అభిమానులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ





**ప్రజావినికిడి,(వాజేడు):**,ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న మహిళలు స్వయం ఉపాధి పొందాలని లిటిల్ కాస్ ఎన్జీఓ వారు వాజేడు మండల పోలీస్ స్టేషన్లో 81వ సిఆర్పిఎఫ్ బేటాలియన్ సహకారంతో 34 మంది మహిళలకు 4 లక్షల రూపాలయతో 34 కుట్టు మిషన్లు ఏర్పాటు చేసారు.లిటిల్ కాస్ ఎన్జీఓ నిర్వాహకులు నిదానపల్లి ప్రసాద్ మాట్లాడుతూ,ఈ స్కిల్ డవలప్మెంట్ కార్యక్రమం 20 రోజుల పాటు ఉచిత శిక్షణ ఇస్తూ,శిక్షణ అనంతరం కుట్టు మిషన్ లతో పాటు,శిక్షణ పొందిన సర్టిఫికెట్ ఇస్తారని అన్నారు.కుట్టు మిషన్ తో దుస్తులు కుట్టుకుంటూ స్వయం ఉపాధి కల్పంచుకొని వాళ్ళ కళ్ళమీద నిలపడేలా చేయడానికి ముందుకు వచ్చిన 81వ సిఆర్పిఎఫ్ బేటాలియన్ వారికీ ధన్యవాదములు తెలిపారు.81వ సిఆర్పిఎఫ్ కమాండర్ యోగిపాల్ మాట్లాడుతూ, మావోయిస్టు ప్రాంతంలో మహిళలకు స్వయం ఉపాధితో జీవించాలని కుట్టు మిషన్ లు, టైలరింగ్ ట్రైనింగ్ ఇస్తున్న లిటిల్ కాస్ ఎన్జీఓ వారికీ ధన్యవాదములు తెలిపారు.

# గురుకుల పాఠశాలలను బేఖాతరు చేస్తున్న సీఎం




**ప్రజావినికిడి,(హైదరాబాద్):** తెలంగాణలోని గురుకుల పాఠశాలను సిఎం రేవంత్ రెడ్డి బేఖాతరు చేస్తున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ హేమసుదర్శన్ జిల్లోజు విమర్శించారు. ఆప్ రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గురుకులాలలో కలుషిత ఆహారం తిని ఆసుపత్రుల పాలు అవుతున్నదుస్థితి ఏర్పడింది. ఇది రాష్ట్రానికి సిగ్గుచేటు. "రైసింగ్ తెలంగాణ" అని చెప్పుకునే రేవంత్ పాలనలో విద్యార్థులు ప్రతిరోజు ఫుడ్ పాయిజన్‌కు గురవుతూ ఆసుపత్రుల్లో చేరుతున్నారు. ప్రభుత్వ పెద్దలు స్టార్ హోటళ్లలో భోజనం చేస్తూ ప్రజా ధనాన్ని ఖర్చు చేస్తుంటే, పేదల పిల్లలు చదివే గురుకులాల్లో మాత్రం నాణ్యతలేని, కలుషిత ఆహారం పెట్టడం అన్యాయం. "కామన్ డైట్" పేరుతో సంక్షేమ హాస్టళ్లలో సరైన ఆహారం అందడం లేదు. నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలంలో పురుగులున్న అన్నం పెట్టారంటూ విద్యార్థులు రోడ్డెక్కడం ప్రభుత్వం వైఫల్యానికి నిదర్శనం. పాఠశాలలకు, కళాశాలలకు నిధులు పెంచినప్పటికీ అవి గుత్తేదారులు, అధికారులు కుమ్మక్కై పక్కదారి పడుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ప్రతిరోజు ఏదో ఒక గురుకులంలో విద్యార్థులు ఆసుపత్రుల పాలు అవుతున్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడం ప్రభుత్వం బాధ్యత. హోటల్ మేనేజ్‌మెంట్‌లో శిక్షణ పొందిన సిబ్బందితో వంటలు చేయించాలని ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్ చేసింది లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలను చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ ఎక్స్ కన్వీనర్ సుధారాణి, రమ్యగౌడ్ పాల్గొన్నారు.

# కాకునూరులో ఉత్సాహభరితంగా బండలాగుడు పోటీలు

**పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** నియోజకవర్గంలోని కేశంపేట మండల పరిధిలోని కాకునూర్ గ్రామంలో శ్రీ మహాలింగేశ్వర స్వామి సన్నిధిలో నిర్వహించిన బండలాగుడు పోటీలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు.
ఈ సందర్భంగా కేశంపేట మాజీ జెడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి కూడా పాల్గొని పోటీలకు ఉత్సాహం నింపారు. మండలంలోని నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తి,ఉత్సాహం, సంప్రదాయ క్రీడల సమ్మేళనంగా జరిగిన ఈ బండలాగుడు పోటీలు గ్రామంలో సందడి వాతావరణాన్ని సృష్టించాయి. విజేతలకు బహుమతులు అభినందనలు తెలుపుతూ ప్రజాప్రతినిధులు వారి క్రీడా స్ఫూర్తిని ప్రశంసించారు.

# ముస్లిం సోదరులకు నిత్యవసర సరుకుల పంపిణీ :ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి




**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** వనస్థలిపురం డివిజన్ పరిధిలోని చింతలకుంట లోని జాంగిర్ నగర్ కాలనీ నందు ఉన్న మసీద్ ఈ ఫిర్దోస్ మసీదు నందు బిస్మిల్లా వెల్ఫేర్ సర్వీసెస్ ఓవర్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు నిత్యవసర వస్తువుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి గారు మాట్లాడుతూ,ఇట్టి పవిత్ర రంజాన్ మాసంలో నిరుపేద ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని దాదాపు 250 మందికి నిత్యావసర వస్తువులు ఇవ్వడానికి ముందుకు వచ్చిన బిస్మిల్లా వెల్ఫేర్ సర్వీసెస్ ఫౌండర్ అంజాద్ ఖాన్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా.రాజశేఖర్ రెడ్డి,కైసర్,నవీద్,ముక్తార్,హకాని,
అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్,వైస్ చైర్మన్ అందేమోహన్ లను సన్మానించి అభినందనలు తెలిపిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చెంది తిరుపతిరెడ్డి



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** మున్సిపల్ ఎన్నికలలో విజయభేరి మోగించి ప్రమాణ స్వీకార అనంతరం మున్సిపల్ కార్యాలయంలో నూతన మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్ లు వేద పండితుల వేద మంత్రోచ్చరణాల మధ్య ఘనంగా పూజ కార్యక్రమాలు నిర్వహించి పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న వేళ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, అందరివాడు చెంది తిరుపతిరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్ కు,వైస్ చైర్మన్ అందే మోహన్ కు పూల బొకేలతో ఘనంగా సత్కరించి సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చెంది తిరుపతిరెడ్డి అన్ని వర్గాలను కలుపుకొని అన్ని పార్టీలను కలుపుకొని సమన్వయంతో పనిచేసి మున్సిపాలిటీని అభివృద్ధి చేసి,ఒక ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా షాద్ నగర్ మున్సిపాలిటీని తీర్చిదిద్దాలని, తరతమ భేద భావాలు లేకుండా అన్ని వార్డులను అభివృద్ధి చేయాలని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా చైర్మన్,వైస్ చైర్మన్ కౌన్సిలర్ల పనితీరు కొనసాగాలని ఆకాంక్షించారు.


# కేరళలో ఆదివాసీల రాజ్యాంగ హక్కుల కోసం మరో పోరాటం చేస్తాం



**ప్రజావినికిడి, (హైదరాబాద్):** కేరళ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి ఆదివాసీ కాంగ్రెస్ నాయకులు సమర్పించిన వినతిపత్రాలు, ప్రతినిధి పత్రాలు, సంస్థాగత ప్రాతినిధ్యం, కేపిసిసి,డీసిసి కమిటీలలో అవకాశాలు, నామినేటెడ్ పోస్టులు,బోర్డులు, సంస్థాగత బలోపేతం, కార్యాలయ వసతులు, ఆదివాసీల స్థితి జనాభా గణన తదితర అంశాలపై సమగ్రంగా చర్చించామని కేరళ రాష్ట్ర ఇన్‌చార్జ్, ఆదివాసీ కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటేష్ చౌహన్ తెలిపారు. ఈ అంశాలన్నింటినీ కేపీసిసి నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి ఆదివాసీ కాంగ్రెస్‌కు తగిన ప్రాధాన్యత, ప్రాతినిధ్యం కల్పించేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. అలాగే గ్రాస్‌రూట్ స్థాయిలో ఆదివాసీ కాంగ్రెస్ కార్యకర్తలు మరింత చురుకుగా పనిచేయాలని, పూర్తి స్థాయి రాష్ట్ర కమిటీ,జిల్లా కమిటీలు అత్యవసరంగా సమర్పించాలని సూచించారు. కేరళ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం ఇంద్రభవన్‌లో ఆదివాసీ కాంగ్రెస్ కీలక రాష్ట్ర స్థాయి సమీక్ష సమావేశం ఘనంగా నిర్వహించబడిందిఅత్యంత ప్రాధాన్యంతో నిర్వహించిన ఈ సమావేశానికి కేరళ రాష్ట్రంలోని మొత్తం 14 జిల్లాలకు చెందిన ఆదివాసీ కాంగ్రెస్ ప్రతినిధులు,జిల్లా కమిటీ అధ్యక్షులు, రాష్ట్ర కమిటీ సభ్యులు,వివిధ విభాగాల బాధ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.
ఈ సమావేశం కేరళ ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు సి.పి. కృష్ణన్ అధ్యక్షతన జరిగింది.
సమావేశానికి ముఖ్య అతిథిగా కేరళ రాష్ట్ర ఇన్‌చార్జ్,ఆదివాసీ కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటేష్ చౌహన్ హాజరై విస్తృతంగా మాట్లాడారు.
భవిష్యత్తులో జాతీయ నాయకత్వంతో సమావేశాలు ఏర్పాటు చేసి ఆదివాసీ నాయకులకు జాతీయ స్థాయి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో కేరళలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పుడు ఆదివాసీ నాయకులకు నామినేటెడ్ అవకాశాలు కూడా లభించేలా ప్రయత్నిస్తామని అన్నారు.
సమావేశంలో పాల్గొన్న నాయకులు
ఈ సమావేశంలో పార్టీ ఆర్గనైజేషన్ జనరల్ సెక్రటరీ సనల్ జీ,మాజీ డిప్యూటీ స్పీకర్ రవి జి శశిధరన్, ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర సెక్రటరీలు విజయ్ జి,మాజీ కోఆర్డినేటర్ శంకరన్ జి, నాయకులు విజయ్ కుమార్ జి,మోహనదాస్ జి,ఆదివాసీ సంఘటన అధ్యక్షులు మనోజ్ జి,సిజ్జు జి పాల్గొన్నారు.
అలాగే ఈ కార్యక్రమంలో పార్టీ ఆర్గనైజింగ్ జనరల్ సెక్రటరీ సనల్ జీ, నాయకులు శ్రీధర్ జి.అనిల్ జి, బలరాం,అరవింద్ జి,తదితరులు పాల్గొని తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.
సమావేశం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో సాగి,కేరళలో ఆదివాసీ కాంగ్రెస్ సంస్థాగత బలోపేతానికి భవిష్యత్ కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు వెల్లడించారు.

# అపర చాణుక్యుడివి..

**బిఆర్ఎస్ లీడర్ తో ఎమ్మెల్యే శంకర్ - మున్సిపల్ కార్యాలయంలో సరదా సంభాషణ**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** ఒగ్గు కిషోర్.. నువ్వు అపర చాణుక్యుడివి అంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ బిఆర్ఎస్ పట్టణ లీడర్,16వ వార్డు మహిళా కౌన్సిలర్ ఒగ్గు జయలక్ష్మి భర్త గురించి ఎమ్మెల్యే శంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ వైస్ చైర్మన్ లు ఇరువురుతో పాటు కౌన్సిలర్లు పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితర ప్రముఖులు హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యేను కౌన్సిలర్లు అందరూ పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్చం ఇచ్చి సన్మానించారు. ఈ సందర్భంగా 16వ వార్డు బిఆర్ఎస్ మహిళా కౌన్సిలర్ ఒగ్గు జయలక్ష్మి, ఆమె భర్త కిషోర్ కలిసి ఎమ్మెల్యేకు పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూడా ఎన్నికల సమయంలోనే పార్టీలు ఉంటాయని ఆ తర్వాత అందరు కలిసికట్టుగా పట్టణాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచన చేశారు. అనంతరం కార్యక్రమం తర్వాత వెళ్ళిపోతున్న ఎమ్మెల్యేకు కిషోర్ నమస్కారం తెలియజేశారు. వెంటనే ఎమ్మెల్యే కిషోర్ ను దగ్గరగా తీసుకొని అపరచానిక్యుడవు నీవు అంటూ కితాబు ఇచ్చారు. ఈ సందర్భంగా కిషోర్ నవ్వుతూ ఎమ్మెల్యేకు వినమ్రంగా దండం పెట్టారు. ఎమ్మెల్యే శంకర్ ఇతర పార్టీ నాయకులతో చాలా సరదాగా ఉంటారని ఈ సంఘటన ఓ నిదర్శనం. ఎన్నికల అప్పుడే రాజకీయాలు ఉండాలని ఆ తర్వాత వాటిని పట్టించుకోకూడదని రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి సాధించాలని సంకల్పం ఎమ్మెల్యే ప్రతిసారీ చాటుతుంటారు. ఇతర పార్టీ నాయకులను పట్టించుకోని ఎంతోమంది లీడర్లు ఉంటారు కానీ వారికి భిన్నంగా ఎమ్మెల్యే శంకర్ అన్ని పార్టీ ప్రజాప్రతినిధులను ఆయన గౌరవిస్తారు ఆదరిస్తారు. తినే పద్యంలోని ఉగ్గు కిషోర్ గెలుపుకు సంబంధించి ఎమ్మెల్యే శంకర్ ఇచ్చిన అపరచానిక్యుడు బిరుదు ఇది..



# అంగడి.. ఇప్పుడు మళ్లీ రెడీ..

**బూర్గులలో ఇక ప్రతి గురువారం అంగడి.. - సర్పంచ్,వార్డు సభ్యుల చొరవతో వచ్చే నెల 5 నుంచి శ్రీకారం..**

**చిన్న గ్రామాలకు పెద్ద ప్రయోజనం - బూర్గుల సర్పంచ్ చిలకమర్రి రాజగోపాల్ రెడ్డి**




**ప్రజావినికిడి,(షాద్ నగర్):** అప్పట్లో 10 గ్రామాల మధ్య ఉన్న ప్రతి ఊరిలో అంగడి ఉండేది.. వివిధ గ్రామాల నుంచి ఇక్కడికి వచ్చి సంతలో సరుకులు కొని జనం ఈ అవకాశాన్ని వినియోగించుకునేవారు..తర్వాత కాలంలో చాలా ఊళ్ళలో ఈ అంగళ్లను ఎత్తివేశారు. అందులో ఫరూక్ నగర్ మండలం బూర్గుల గ్రామం కూడా ఉంది. మూడు దశాబ్దాల క్రితం ఇక్కడ ప్రతివారం అంగడి కొనసాగేది. ప్రస్తుతం అదే సంప్రదాయాన్ని పునరుద్ధరిస్తూ గ్రామ సర్పంచ్ చిల్కమర్రి రాజగోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ శివలీల,వార్డు సభ్యులు నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా వచ్చే నెల 5వ తేదీన "అంగడి బజారు" పేరిట గ్రామంలో సంతను ప్రారంభిస్తున్నారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు కూరగాయలు, పండ్లు,నిత్యవసర వస్తువులు,చిన్న తరహా రైతులకు అవసరమైన వస్తువులు అందించే ఉద్దేశంతో ప్రతి గురువారం గ్రామంలో ఈ సంతను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను శుక్రవారం జర్నలిస్టు కేపీ విడుదల చేశారు. వార్డు సభ్యులు కె.కవిత,ఎం సత్యనారాయణ, కె.స్వప్న,పెద్దింటి తేజశ్రీ, పవన్ కుమార్,సంతోష్ కుమార్,హరీశ్వర్, శేఖర్,జంగమ్మ, మాజీ సర్పంచ్ పరుశురాములు, సి రాజేందర్, రాము,జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం నాణ్యతలో రాజీ పడొద్దు..

**బాగ్ లింగంపల్లి గోదాములో ఆకస్మిక తనిఖీ చేసిన పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర.. ఐపీఎస్**




**ప్రజావినికిడి,(హైదరాబాద్):** పేద ప్రజలు కూడా సంపన్నులతో సమానంగా సన్నబియ్యంతో భోజనం చేయాలన్న మహత్తర సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం సరఫరా చేస్తున్నట్లు పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి అలాగే ఎక్స్-ఆఫిషియో కమిషనర్ ఎం. స్టీఫెన్ రవీంద్ర, ఐపీఎస్ తెలిపారు. బియ్యం నాణ్యత విషయంలో ఏమాత్రం రాజీ పడకూడదని ఆయన అధికారులను కఠినంగా ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బాగ్ లింగంపల్లిలో ఉన్న సివిల్ సప్లైస్ గోదామును కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. దాదాపు రెండు గంటలపాటు గోదాములో నిల్వ ఉన్న బియ్యం సంచులను యాదృచ్ఛికంగా తెరిపించి నాణ్యతను స్వయంగా పరిశీలించారు. బియ్యం లో నూకల శాతం, తేమ శాతం వంటి అంశాలపై అధికారులను ప్రశ్నించి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. గోదాముకు వచ్చిన బియ్యాన్ని స్వీకరించే దశలోనే క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిల్వలను తిరస్కరించాలని గోదాం ఇన్‌చార్జీలకు సూచించారు. ఈ విషయంలో ఏం మాత్రం రాచి పడిన కఠినంగా వ్యవహరిస్తానని హెచ్చరించారు. ప్రజలకు చేరే ప్రతి బియ్యం గింజ నాణ్యమైనదిగా ఉండేలా బాధ్యతగా వ్యవహరించాలన్నారు. సరఫరా వ్యవస్థలో పారదర్శకత కోసం స్టాక్ రిజిస్టర్లు, ఇన్‌వర్డ్అవుట్‌వర్డ్ వివరాలు, రవాణా రికార్డులను కమిషనర్ పరిశీలించారు. రేషన్ షాపులకు బియ్యం సరఫరాలో ఎలాంటి ఆలస్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గోదాములో పని చేస్తున్న హమాలీలతో మాట్లాడిన కమిషనర్ వారి పనివాతావరణం, సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసమే మా బలం..ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలంటే నాణ్యతే ప్రమాణం కావాలి. రేషన్ బియ్యం విషయంలో చిన్న తప్పిదం కూడా సహించము అని కమిషనర్ గారు స్పష్టం చేశారు. ఈ తనిఖీ లో హైదరాబాద్ జిల్లా మేనేజర్ శ్రీ కె. సాయి అరుణ్, అదనపు జిల్లా మేనేజర్ శ్రీమతి దీప్తి,గోదాం ఇన్‌చార్జీలు గోపాలకృష్ణ,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## అండర్..19 ప్రపంచ కప్ క్రికెట్ క్రీడాకారుడు

### గౌతమ్ వరల్డ్ స్కూల్ పూర్వ విద్యార్థి

# ఆరోన్ జార్జ్ కు ఘన సన్మానం



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన ఐసీసీ అండర్ 19 క్రికెట్ వరల్డ్ కప్ లో ప్రతిభ కనబరచిన యువ క్రికెటర్ఆరన్ జార్జ్ కు ఆయన విద్యాసంస్థ గౌతమ్ వరల్డ్ స్కూల్ ఘన సన్మానం నిర్వహించింది.పాఠశాల ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో చైర్మన్ ఎం. వెంకటనారాయణ ఆరన్ జార్జ్కు పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు ఎం.ఎస్సి. శ్రీకాంత్,ఎం. భరత్,డీన్ పద్మలత ప్రిన్సిపల్ ప్రత్యూష గోబినాథ్ పాల్గొని తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సన్మాన కార్యక్రమంలో కోచ్ సముద్రాల రామ్ మోహన్ రావు కూడా పాల్గొన్నారు.ఆరన్ జార్జ్ విజయంలో ఆయన మార్గదర్శనం కీలక పాత్ర పోషించిందని యాజమాన్యం పేర్కొన్నారు.

విద్యతో పాటు క్రీడల్లోనూ రాణిస్తూ దేశానికి గర్వకారణంగా నిలిచిన ఆరన్ జార్జ్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని గౌతమ్ వరల్డ్ స్కూల్ కుటుంబం ఆకాంక్షించింది.

# పర్వతాధిరోహకుడికి ఎమ్మెల్యే అభినందల శుభాశీస్సులు..




**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బౌరంపేట్ కు చెందిన యువకుడు, పర్వతాధిరోహకుడి పల్పునూరి తులసీ రెడ్డి బిఆర్ఎస్ ఎల్పీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాద పూర్వకంగా కలిసి ఈ సంవత్సరం ఏప్రిల్ లో చేపట్టనున్న ఎవరెస్ట్ శిఖర అధిరోహణ వివరాలు తెలియజేయగా ఎమ్మెల్యే పల్పునూరి తులసీరెడ్డిని అభినందించి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,అత్యున్నత శిక్షణ పొందుతూ పర్వతాధిరోహణలో ఎన్నో విజయాలు సాధించిన తులసి రెడ్డి రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు సాధించి కుత్బుల్లాపూర్ కు మరింత పేరు తేవాలన్నారు. పర్వతాధిరోహణలో మంచి పేరు గడుస్తున్న తులసి రెడ్డికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో దుండిగల్ మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వారం రోజుల్లో జిల్లాస్థాయి అక్రిడేషన్ కమిటీలు

### డిపిఆర్వోలను ఆదేశించిన స్పెషల్ కమిషనర్



హైదరాబాద్,**ప్రజావినికిడి** ,జిల్లాస్థాయి అక్రిడిటేషన్ కమిటీలను వారం రోజులలో పూర్తి చేయాలని డి.పి.ఆర్.ఓ.లను సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సి.హెచ్. ప్రియాంక ఆదేశించారు. శుక్రవారంనాడు నాంపల్లిలోని తెలగాంణ మీడియా అకాడమి ఆడిటోరియంలో అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ విధి విధానాలపై డి.పి.ఆర్.ఓ.లకు, క్షేత్రస్థాయి సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జి.ఓ. నెం.252, 103లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని పి.ఆర్.ఓ.లకు సూచించారు. జిల్లాస్థాయి అక్రిడిటేషన్ కమిటీలను సంబంధిత జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకుని స్థానిక ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ ప్రతినిధులతో ఒక కమిటీని వారం రోజులలో పూర్తి చేయాలని ఆమె వెల్లడించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా, ఫ్రీలాన్స్, వెటరన్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల నమోదు, దరఖాస్తుల పరిశీలన, రిపోర్టులు, అప్రూవుడ్ లిస్టులు, రిజిస్ట్రేషన్ నెంబర్ అలాట్ మెంట్, అక్రిడిటేషన్ కార్డుల డౌన్ లోడింగ్, మొదలగు అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆమె సంబంధిత అధికారులను కోరారు. అదే విధంగా అక్రిడిటేషన్ కార్డుల పక్రియలో భాగంగా ఆన్ లైన్, ఇతర సమస్యలు తలెత్తితే వెంటనే రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో మీడియా రిలేషన్ వింగ్ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలన్నారు. సాంకేతిక సమస్యలు ఉంటే టెక్నికల్ టీమ్ ప్రధాన కార్యాలయంలో అందుబాటులో ఉంటారని వారిని కూడా సంప్రదించి ఎలాంటి తప్పులను ఆస్కారం లేకుండా అక్రిడిటేషన్ పక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆమె కోరారు. తెలంగాణ మీడియా అకాడమి చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం జారీ చేసిన మార్గ దర్శకాల ప్రకారం రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయిలో అక్రిడిటేషన్ కార్డులను జారీ చేయాలని డి.పి.ఆర్.ఓ.లను ఆయన కోరారు. క్షేత్రస్థాయిలో అక్రిడిటేషన్ జారీలో ఏమైన సమస్యలు ఉంటే స్పెషల్ కమిషనర్ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ శిక్షణా కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల డి.పి.ఆర్.ఓ.లు, సంబంధిత సిబ్బంది హజరయ్యారు. శిక్షణలో భాగంగా క్షేత్రస్థాయి అధికారులకు అక్రిడిటేషన్ కార్డుల జారీపై ఆన్ లైన్ విధి విధానాలపై క్షేత్రస్థాయి సిబ్బందికి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు. శిక్షణలో భాగంగా క్షేత్రస్థాయి సిబ్బంది లేవనెత్తన అంశాలపై మీడియా రిలేషన్ విభాగం అధికారులు డి.ఎస్.జగన్, యామిని, వెబ్ సైట్ టీమ్ మేనేజర్ నంద, టెక్నిషన్ సాయిలు అధికారుల సందేహాలను నివృత్తి చేశారు.

## పలు అభివృద్ధి పనులపై సీఎం సలహాదారులు మర్యదపూర్వకంగా కలిసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులు అలాగే మౌలిక సదుపాయాల సమస్యల పరిష్కారం కొరకు ముఖ్యమంత్రి సలహాదారు (ప్రజా వ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి..ఈ సందర్భంగా నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న రోడ్లు,డ్రైనేజీ, పార్కుల అభివృద్ధి, తాగునీటి సరఫరా తదితర మౌలిక సమస్యలను,ప్రజల ఇబ్బందులను సవివరంగా వివరించగా వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించి సంబంధిత పై అధికారులతో చర్చించి సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు టి. లక్ష్మ రెడ్డి,రషీద్, సిద్దనోల్ల సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రావుల శేషగిరి కి ఆహ్వానం..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం డివిజన్ ఉషోదయ కాలనీ కమిటీ హాల్ లో ఉచిత మెగా ఆరోగ్య రక్తదాన శిబిరం ఆహ్వాన పత్రిక బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి కి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సతీష్ బాబు, పిట్ల మల్లేష్,తారా సింగ్ మురళీకృష్ణ, భాస్కర్ గణపతి జగదీష్ గుప్తా, హనుమంతు తదితర నాయకులు పాల్గొన్నారు.

### ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా

# కొందుర్గ్ లో రాష్ట్ర స్థాయి కబడ్డి పోటీలు

### పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** నియోజకవర్గంలోని కొందుర్గ్ లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా నిర్వహించిన 12వ రాష్ట్ర స్థాయి కబడ్డి పోటీలు ఘనంగా నిర్వహించబడ్డాయి.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ,అందే బాబయ్య హాజరై కబడ్డి పోటీలను తిలకించారు.

ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితం ప్రతి క్రీడాకారుడికి ఒక మార్గదర్శకమని అన్నారు.కబడ్డీ వంటి క్రీడల్లో అవసరమైన ధైర్యం,వేగం, చాకచక్యం, సమయస్ఫూర్తి, జట్టు భావన,శివాజీ మహారాజ్ గారి జీవితంలో ప్రతిఫలించాయని తెలిపారు.గెరిల్లా యుద్ధ విధానాలతో తక్కువ వనరులతోనే శత్రువులను ఎదుర్కొని విజయాలు సాధించిన ఆయన ధైర్యం, వ్యూహాత్మక ఆలోచన క్రీడాకారులు మైదానంలో అనుసరించాల్సిన గొప్ప పాఠమని చెప్పారు.

క్రీడలు మనలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని, ఇవే లక్షణాలు శివాజీ మహారాజ్ విజయాలకు కారణమని పేర్కొన్నారు. ఓటమిని భయపడకుండా,

ప్రతి ఓటమిని ఒక పాఠంగా తీసుకుని మరింత శక్తితో ముందుకు సాగాలని యువతకు పిలుపునిచ్చారు. క్రీడా స్ఫూర్తి అంటే కేవలం గెలుపు కాదు,జట్టు భావన,పరస్పర గౌరవం,దేశభక్తి కూడా కలిసివుండాలని అన్నారు.

యువత శివాజీ మహారాజ్ స్ఫూర్తితో శారీరకంగా, మానసికంగా బలంగా తయారై దేశ నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. క్రీడల ద్వారా ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని,ఇలాంటి పోటీలు గ్రామీణ యువతలో ప్రతిభను వెలికితీసే వేదికలుగా నిలుస్తాయని అన్నారు.

అందే బాబయ్య మాట్లాడుతూ, ఛత్రపతి శివాజీ మహారాజ్ కేవలం ఒక రాజు మాత్రమే కాదు, హిందూ ధర్మాన్ని కాపాడిన మహా యోధుడు అని అన్నారు. ఆయన లేకపోయి ఉంటే దేశ చరిత్ర పూర్తిగా మారిపోయేదని,మన సంస్కృతి, సంప్రదాయాలు కూడా ప్రమాదంలో పడేవని పేర్కొన్నారు. యువత ఆయన చూపిన ధైర్యం, దేశభక్తి, క్రమశిక్షణను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. క్రీడాకారులు మైదానంలో చూపే పట్టుదలతోనే జీవితంలో కూడా విజయాలు సాధించగలరని ప్రేరణాత్మకంగా తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ ముదిరాజు,యథయ్య, లింగం అతిథులను సత్కరించి మెమెంటోలు అందజేశారు. అలాగే బోయ కూర్మయ్య, వెంకటేష్,రవి నాయక్,శివలింగం,మల్లేష్ తదితరులు, గ్రామ యువకులు,క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని సంఘం ఆధ్వర్యంలో అద్భుతంగా నిర్వహించారని అతిథులు అభినందించారు.

# జోయాలుక్కాస్ షోరూమ్ ప్రారంభించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..




**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
జోయాలుక్కాస్ హైదరాబాద్లోని వనస్థలిపురంలో కొత్త షోరూమ్ను ప్రారంభించింది.

ద వరల్డ్స్ ఫేవరెట్ జ్యువెలర్, జోయాలుక్కాస్, ప్రపంచవ్యాప్తంగా తన విస్తరణ ప్రణాళికను వేగవంతం చేస్తోంది. భారతదేశంలోని తెలంగాణలో, హైదరాబాద్ శివారు ప్రాంతమైన వనస్థలిపురం కొత్త షోరూమ్ను ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. అత్యాధునికమైన ఈ దుకాణం జోయాలుక్కాస్ యొక్క ప్రత్యేకమైన సౌందర్యంతో అలాగే అత్యుత్తమ సౌకర్యాలతో రూపొందించబడ్డాయి,ఇవి వినియోగదారులకు ప్రపంచ స్థాయి ఆభరణాల కొనుగోలు అనుభూతిని అందిస్తాయని వాగ్దానం చేస్తున్నాయి. వనస్థలిపురం షోరూమ్ యొక్క ప్రారంభోత్సవం శుక్రవారం సాయంత్రం 5 గంటలకు జరిగింది.

కొనుగోలుదారులకు మొదటి ప్రాధాన్యతనిస్తూ రూపొందించబడిన కొత్త షోరూమ్ ఆధునిక అంతర్గత అలంకరణలు ప్రతి ఆభరణాల కోసం ప్రత్యేక విభాగాలతో కూడిన ఇంటీరియర్స్ మరియు విశాలమైన లేఅవుట్. వ్యక్తిగతీకరించిన సేవలను అంతర్జాతీయ ప్రమాణాలతో జోడించి, జోయాలుక్కాస్ హైదరాబాద్లోని ఆభరణాల ప్రియులకు చక్కటి ఆభరణాల కొనుగోలును పునర్నిర్వచించడానికి సిద్ధంగా ఉంది.

ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని, జోయాలుక్కాస్ ప్రారంభోత్సవ బహుమతిగా అన్ని గోల్డ్, డైమండ్, ప్లాటినం, ప్రెషస్ అలాగే సిల్వర్ ఆభరణాలపై మజూరీ ఛార్జీలపై (ఎ.హా) 40% తగ్గింపును ప్రకటించింది.ఈ పరిమిత కాల ఆఫర్ మార్చి 8 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది,కాబట్టి కొనుగోలుదారులు కొత్త షోరూమ్ను ముందుగా సందర్శించడానికి ప్లాన్ చేసుకోవాలని సూచించబడింది.

జోయాలుక్కాస్ గ్రూప్ ఛైర్మన్ అలాగే మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జోయ్ అలుక్కాస్ ప్రారంభోత్సవాన్ని ప్రకటించారు. “మా లక్ష్యం ఎల్లప్పుడూ ప్రతి ఇంటికి అత్యుత్తమ ఆభరణాల నమూనాలను తీసుకురావడమే. గొప్ప సంప్రదాయాలు అదేవిదంగా శక్తివంతమైన సంస్కృతికి ప్రసిద్ధి చెందిన హైదరాబాద్ శివారు ప్రాంతమైన వనస్థలిపురంలో మా ఉనికిని విస్తరించడానికి మేము సంతోషిస్తున్నాముఈ కొత్త షోరూమ్ చక్కదనం, విస్తారమైన రకాలు మరియు ఆధునిక సౌకర్యాలను అందంగా మిళితం చేసి మరపురాని అనుభూతిని అందిస్తాయి.

మా ప్రారంభ వేడుకల్లో పాల్గొనడానికి,

మా సేకరణలను అన్వేషించడానికి మరియు ప్రపంచంలోనే అభిమాన ఆభరణాల దుకాణంతో కొనుగోలు చేసే ప్రత్యేక ఆనందాన్ని కనుగొనడానికి ప్రతి ఒక్కరికీ హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాముఉత్తేజకరమైన ఆఫర్లు మీ కోసం వేచి ఉన్నాయి, మా విలువైన వినియోగదారులతో ఈ మైలురాయిని జరుపుకోవడానికి మేము ఎదురుచూస్తున్నాము.“అని అన్నారు“.

అందమైన ఆభరణాల సేకరణలను అన్వేషించడానికి మరియు ఒక ప్రత్యేకమైన షాపింగ్ ప్రయాణాన్ని ప్రారంభించడానికి మీరు కొత్త జోయాలుక్కాస్ షోరూమ్లను సందర్శించవచ్చు.

# ఎన్నికల ఫలితాలు పనితీరుకు గీటురాయి కాదు !

**ఫిబ్రవరి 20 ప్రజావినికిడి ,**
రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటి వరకు ప్రయోజనాత్మక నిర్ణయాలు ఇంకా తీసుకోలేదు. అయితే వరుస ఎన్నికల్లో గెలవడం వల్ల అధిష్టానం వద్ద మార్కులు కొట్టేశారు. మంత్రులంతా కలసి కాంగ్రెస్ అగ్రనేతలు ఖర్గే, రాహుల్‌ను కలిసి శహభాష్ అనిపించుకున్నారు. ఇలాగే పనిచేయండని కాంగ్రెస్ అగ్రనేతలు దీవించి పంపారు. ఇది మాత్రమే కాంగ్రెస్ విజయం కాదు. ఢిల్లీలో కూర్చున్న నేతలకు రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన లేదు. సిఎం రేవంత్ కూడా క్షేత్రస్థాయి సమస్యలపై ఇంకా దృష్టి సారించలేదు. ప్రధానంగా తాగు,సాగునీటి సమస్యలు, రైతుల నుంచి ధాన్యం సేకరణ, గిట్టుబాటు ధరలు అందించడం, నిరుద్యోగ సమస్యలు తీర్చడం వంటివన్నీ ప్రధానంగా వెన్నాడుతున్నాయి. క్షేత్రస్థాయిలో తెలంగాణలో అనేకానేక సమస్యలు వెన్నాడుతున్నాయి. కెసిఆర్ ప్రభుత్వం ఉన్న సమయంలో ఉన్న సమస్యలే ఇంకా ఉన్నాయి. అవేవీ పరిష్కారం కాలేదు. రేవంత్ సర్కార్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో బలంగా వ్యాపించిన తరుణంలో మునిసిపల్ ఎన్నికలు జరిగాయి. అంతకు ముందు పంచాయితీ, ఇంకా అంతకుముందు రెండు ఉప ఎన్నికలు జరిగాయి. వీటన్నింటిలో కాంగ్రెస్ విజయం సాధించింది. ఇవన్నీ కూడా కాంగ్రెస్ పాలనకు గీటురాయి కాబోవు. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వంపై కొంత కాలంగా విరుచుకుపడుతోంది. రేవంత్‌రెడ్డి సర్కార్ పనైపోయినట్టేనని ప్రచారం చేస్తోంది. ఆ పార్టీ నాయకులు అది నిజమని కూడా నమ్ముతున్నారు. ఈ ప్రచారానికి తోడు ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు దాటినందున ఇటీవలి వరుస ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అయితే బిఆర్ఎస్ అంచనాకు భిన్నంగా కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలు సాధించింది. కేటీఆర్,హరీష్ రావులుకు ఈ ఫలితాలు ఓ రకంగా హెచ్చరిక లాంటివి. ఎందుకంటే గత పాలనలో తాము చేసిన పాపాలను పక్కన పెట్టి అదేపనిగా విమర్శలు చేస్తూ పోతే ప్రజలు ఆదరిస్తారని అనుకుంటున్నారు. ప్రజలు అన్ని విషయాలు తెలుసుకుంటున్నారు. ఏవరేమిటో గ్రహిస్తున్నారు. అయితే సిఎం రేవంత్ అందరినీ కలుపుకుని వరుస విజయాలను సాధిస్తున్నారు. కాంగ్రెస్ అంటేనే అసమ్మతి గుర్తుకు వస్తుంది. ఆ పార్టీలో ఎవరికి వారే ముఖ్యమంత్రి స్థాయి నాయకులమని భావిస్తారు. ఏక నాయకత్వాన్ని అంగీకరించరు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఇప్పటికీ తమ నేతగా అంగీకరించడం లేదు. కాంగ్రెస్ పార్టీలో ఆయన జూనియర్ అని పలువురు వ్యాఖ్యానిస్తూనే ఉన్నారు. కాంగ్రెస్‌లో సీనియర్లం అని భావిస్తున్న వాళ్లు రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని ఇప్పటికీ అంగీకరించడం లేదు. లాటరీ తగిలినట్టు రేవంత్‌రెడ్డికి ముఖ్యమంత్రి పదవి దక్కిందని బిఆర్ఎస్ చేస్తున్న ముఖ్యంగా కెటిఆర్ చేస్తున్న ఆరోపణలను వీరు కూడా భావిస్తున్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఎవ్వరినీ నొప్పించకుండా వెళుతోంది. అందుకే కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంది. అయితే,



రేవంత్‌రెడ్డి మాత్రం వ్యూహాత్మకంగా పార్టీలో, ప్రభుత్వంలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటూ, అగ్ర నాయకకతంవ ముందు మార్కులు కొట్టేస్తున్నారు. సందర్భం వచ్చినప్పుడు తనకున్న పట్టు ఏమిటో నిరూపించుకుంటున్నారు. మునిసిపల్ ఎన్నికల్లో మంత్రులందరికీ జిల్లాల వారీగా బాధ్యతలు అప్పగించి సమన్వయం చేసుకొని సత్ఫలితాలను సాధించారు. దాదాపు అన్ని జిల్లాల్లోనూ మంచి ఫలితాలను సాధించేలా రేవంత్‌రెడ్డి వ్యూహ రచన చేశారు. తనకంటే ఎంతో మంది సీనియర్లున్న కాంగ్రెస్‌ను ఏక తాటిపై నడిపించడంలోనూ రేవంత్‌రెడ్డి కృతకృత్యులయ్యారు. కాంగ్రెస్ సీనియర్లు కూడా తన నాయకత్వాన్ని అంగీకరించక తప్పని పరిస్థితిని కల్పిస్తూ వస్తున్నారు. రాజకీయాల్లో పార్టీలకైనా, నాయకులకైనా ఎన్నికల ఫలితాలే గీటురాయి. మొన్న పంచాయతీ ఎన్నికలు, నిన్న మునిసిపల్ ఎన్నికల్లో 60 శాతంపైగా స్థానాలను కైవసం చేసుకోవడం ద్వారా తన నాయకత్వ విషయంలో ఎదురవుతున్న ఆటంకాలను ఆయన అధిగమిస్తూ వచ్చారు. ఈ ఫలితాలతో పాటు తెలంగాణలో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలు ముఖ్యమంత్రిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతున్నట్టుగా ఉంది. తాజాగా కాంగ్రెస్ అగ్రనాయకత్వం కూడా రేవంత్ భుజం తట్టి ప్రోత్సహించింది. శహభాష్ అంటూ పొగిడింది. ఇలాగే నడవండి అంటూ అందరినీ కలిపి సూచించింది. అయితే ఇవొక్కటే రేపటి గెలుపునకు బాటలు వేయవు. గుణాతమక మార్పులు రావాలి. చిన్నచిన్న సమస్యలను కూడా పరిష్కరించడం లేదు. మంత్రులు వసూల్ రాజాలుగా మారారని పుంఖానుపుంఖానుగా ఆరోపణలు వస్తున్నాయి. పర్సంటేజీలకు అలవాటు పడ్డారని అంటున్నారు. ప్రభుత్వంలో సమన్వయం, జవాబుదారీతనం పెంపొందించాలి. అదే సమయంలో ప్రభుత్వంలో వివిధ స్థాయిల్లో అవినీతి పెచ్చరిల్లుతోంది. ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతిని తగ్గించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలి. మంత్రుల తీరు కూడా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంటోంది. ఈ అంశంపై కూడా ముఖ్యమంత్రి దృష్టి సారించాలి. ఉద్యోగుల్లో లంచావతారాలు పెరిగాయి. విద్యుత్ శాఖలో ఏకబిగిన ఓ 9మందిని సస్పెండ్ చేశారు. రోజుకోచోట్ ఎక్కడో ఒక ఉద్యోగి లంచం తీసుకుంటూ పట్టుబడుతున్నాడు. ఈ సమస్య పోవాలి. గంజాయి బ్యాచ్‌లను నిరోధించాలి. అయితే ఇల్లు అలకగానే పండుగ కాదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించినంత మాత్రాన సార్వత్రిక ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు పునరావృతం అవుతాయని భావించడానికి లేదు. ఈ ఫలితాలు ప్రభుత్వంలో, పార్టీలో రేవంత్‌రెడ్డి స్థానం మరింత పటిష్ఠమవడానికి మాత్రమే ఉపయోగపడతాయి. సార్వత్రిక ఎన్నికలకు ఇంకో మూడేళ్ల వ్యవధి ఉంది. 2029లో జమిలి ఎన్నికలు వస్తాయని చెబుతున్నారు. అది నిజమైతే బీఆర్ఎస్‌కు మైనస్ అవుతుంది. వచ్చే మూడేళ్లలో ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోగలగాలి. అందుకు కార్యాచరణ అవసరం.

# పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పని చేయండి..

### నూతన కౌన్సిలర్లకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దిశా నిర్దేశం..

### బాధ్యతలు తీసుకున్న మున్సిపల్ చైర్మన్ అగ్గునూరు బస్వం,వైస్ చైర్మన్ అందెమోహన్..

**ప్రజావినికిడి,(షాద్ నగర్):** షాద్ నగర్ మున్సిపాలిటీలో ప్రస్తుతం పార్టీ ఏదైనప్పటికీ గెలిచిన వారందరూ సమర్థులే.. పార్టీలకు అతీతంగా పనిచేయండి... యువకుల సంఖ్య ఎక్కువగా ఉంది.. మీ యువశక్తిని చాటండి.. ఎమ్మెల్యేగా నేను మీ వెన్నంటే ఉంటాను..షాద్ నగర్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మున్సిపల్ కొత్త చైర్మన్ గా అగ్గునూరు బసవేశ్వర్, శ్రీవైస్ చైర్మన్ గా అందెమోహన్ శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే నూతన చైర్మన్, వైస్ చైర్మన్లతో పాటు కాంగ్రెస్, టిఆర్ఎస్,బిజెపి ఇండిపెండెంట్ పార్టీల కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్టీలు, నాయకులు కానీ గెలిపించిన ప్రజలు పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా పనిచేసే తమదైన ముద్రవేయాలని అప్పుడే గెలిచినవారు సమర్థులు అవుతారని సూచించారు. బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రజలతో అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించే దిశగా బాధ్యతగా ఉండాలని హితవు చెప్పారు. కౌన్సిలర్లు అందరూ పార్టీలను పక్కనపెట్టి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. గెలిచిన చైర్మన్ నుండి కౌన్సిలర్ దాకా అందరూ ప్రజలకు అణిగిమనిగి పని చేయాలని సూచించారు. ఎమ్మెల్యేగా తాను నిరంతరం కౌన్సిలర్లకు అండగా ఉంటానని, పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరిస్తానని వెల్లడించారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఈ విషయంలో కౌన్సిలర్లకు తన సహకారాన్ని అందిస్తాడని ఆయన స్పష్టం చేశారు. రెండు పార్టీల్లో యువకులే ఉన్నారని,సమర్థవంతంగా పనిచేసే షాద్ నగర్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్ది యువసత్తాను చాటాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

### సీఎం మెచ్చారు.. అడిగింది ఇస్తారు..

మున్సిపాలిటీ ఎన్నికల్లో షాద్ నగర్ గెలిచిన సంగతి చెప్పగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో సంతోషపడ్డారని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. వెంటనే హెచ్ఎండిఏ కమిషనర్ తో మాట్లాడి షాద్ నగర్ మున్సిపాలిటీ అభివృద్ధికి ఏం కావాలన్నా చేయాలని సూచించారని తెలిపారు.దీనిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుందామని కౌన్సిలర్లకు వెల్లడించారు.



అభివృద్ధికి సహకరిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.పార్టీలు ఏవైనా ప్రజలు మాత్రం సమర్థులనే ఎన్నుకున్నారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఎన్నికలలో కాంగ్రెస్ విజయానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యామసుందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గునూరు విశ్వం,కాశీనాథ్ రెడ్డి,శివ శంకర్ గౌడ్,రఘునాయక్, బాబర్ అలీ ఖాన్,తదితరులను ఆయన అభినందించారు. కౌన్సిలర్లు పాలన బాగుండేలా, అవినీతి రహితంగా పాలించాలని సూచించారు. అవకాశాలను అందిపుచ్చుకునేందుకు అవకాశం ఇచ్చిన ప్రజలకు ఎప్పుడు పనిచేసేందుకు సంసిద్ధులై ఉండాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.మున్సిపల్ కౌన్సిలర్లకు పాలకవర్గానికి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.





### అభినందనల సన్మానాల వెల్లువ

షాద్ నగర్ మున్సిపల్ కొత్త పాలకవర్గం కొలువుదిరిన వేళ వారికి అభినందనలు సన్మాన సత్కారాలు భారీ ఎత్తున జరిగాయి. ఎమ్మెల్యే శంకర్,మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి,శ్యాంసుందర్ రెడ్డి,శివశంకర్ గౌడ్,ఇంకా పార్టీ క్యాడర్ పుర ప్రముఖులు పెద్ద ఎత్తున హాజరై వారికి అభినందనలు తెలుపుతూ, శాలువాలు పూల బొకేలతో ఘనంగా సన్మానించారు.చైర్మన్,వైస్ చైర్మన్ తమ సతీమణులతో కలిసి బాధ్యతలు స్వీకరించారు. కౌన్సిలర్లు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబ సభ్యులతో కౌన్సిలర్లు తదితర పాలకవర్గ సభ్యులు బాధ్యతలు చేపట్టడంతో ఆనందం వెల్లివిరిసింది.



# ట్రంప్ నిర్ణయాలపై విమర్శలు

### ఇండో అమెరికన్లలో తీవ్ర అసంతృప్తి



వాషింగ్టన్,**ఫిబ్రవరి 20 ప్రజావినికిడి ,**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలపై ఇండో–అమెరికన్లు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ట్రంప్ తీసుకుంటున్న చర్యలు మింగుడు పడడం లేదు. ఇప్పటికే అమెరికాలో ఆ దేశస్తులు రోడ్డెకకి నిరసనలు తెలిపారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత భారత్‌తో ద్వైపాక్షిక సంబంధాలను నిర్వహిస్తున్న తీరును 55 శాతం మంది వ్యతిరేకిస్తున్నారు. కార్నెగి ఎండోమెంట్ ఫర్ ఇంటర్నేషనల్ పీస్ విడుదల చేసిన ’2026 ఇండియన్ అమెరికన్ ఆటిట్యూడ్ సర్వే’లో ఈ విషయం వెల్లడైంది.యూగవ్ భాగస్వామ్యంతో నవంబర్ 25, 2025 నుంచి జనవరి 6, 2026 మధ్యలో ఈ సర్వే జరిగింది. ఇందులో వెయ్యి మంది ఇండియన్ అమెరికన్లు పాల్గొన్నారు. భారత్‌తో ద్వైపాక్షిక సంబంధాల విషయంలో ట్రంప్ (ఆనీనిజీటె ౼సబీపూ) విధానాలను 55 శాతం మంది వ్యతిరేకించారు. వాణిజ్యం, వ్యూహాత్మక సహకారంలో నెలకొన్న విభేదాలు క్వాడ్ కూటమని, ఇండో–పసిఫిక్ లక్ష్యాలను దెబ్బతీశాయని వారు పేర్కొన్నారు. 25 శాతం మంది మాత్రం ఎలాంటి అభిప్రాయాన్ని వ్యక్తంచేయలేదు. మరో 20 శాతం మంది ఆమోదించడం గమనార్హం. మాజీ అధ్యక్షుడు జోబైడెన్‌కు ఈ ఆమోదరేటు 48 శాతంగా ఉండటం గమనార్హం.

# యాదాద్రిలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

### మత్స్యావతార అలంకారంలో నారసింహుడు



యాదగిరిగుట్ట,**ప్రజావినికిడి ,:** మహిమాన్విత యాదగిరిగుట్టపై పంచ నారసింహుడిగా కొలువైన దేవ దేవుడి మత్స్యావతార అలంకార వైభవం భక్త జనులను అలరించింది. స్వామి వారి ప్రధానాలయం లక్ష్మీనరసింహస్వామి వారి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడోరోజు శుక్రవారం నిత్యపూజ కైంకర్యాల అనంతరం మూలమంత్ర, మూర్తి మంత్ర హోమాలను వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామివారిని అభిషేకించి మత్స్యావతారుడిగా అలంకరించి ఆస్థానం చేశారు. నాలుగు వేదాలు, పురాణాలు, ఉపనిషత్తులు, దివ్యప్రబంధ ప్రాశుర పఠనాలను కనుల పండువగా చేపట్టారు.దుష్ట శిక్షణ..శిష్ట రక్షణ కోసం మహా విష్ణువు అవతార రూపాల్లో స్వామివారిని ఉత్సవాల్లో అలంకరించి సేవించడం ప్రత్యేకత అంటూ ప్రధానార్చకులు మత్స్యావతార విశిష్టతను వివరించారు. పట్టు వస్త్రాలు, బంగారు, వజ్రా భరణాలు, వివిధ రకాల పుష్పాలతో దివ్య మంగళకరంగా అలంకరించిన స్వామి వారిని కొలుస్తూ మంత్రోచ్ఛరణలు, మూలమంత్ర జప స్తోత్రాలు సాగుతుండగా గోవిందనామ స్మరణ మార్మోగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భవాని శంకర్, అనువంశిక ధర్మకర్త బీ. నరసింహ మూర్తి, డీఈవో భాస్కర్ శర్మ, ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచార్యులు, భట్టర్ సురేంద్రాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ 8 కోసం టీం ఇండియా భారీ మార్పులు!



టీ' 20 ప్రపంచ కప్ 2026లో సూపర్ 8 దశ పోటీ ఫిబ్రవరి 21న ప్రారంభమవుతుంది. తదుపరి దశకు చేరుకునే ఎనిమిది జట్లను నాలుగు జట్లు చొప్పున రెండు గ్రూపులుగా విభజించారు. టీం ఇండియా తన నాలుగు మ్యాచ్‌ల్లోనూ గెలిచి గ్రూప్ దశలో అగ్రస్థానంలో నిలిచింది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో, టీం ఇండియా స్పష్టంగా బాగా రాణిస్తోంది, కానీ ఖూూా, నెదర్లాండ్స్ వంటి జట్లు భారత బౌలింగ్ లోపాలను బహిర్గతం చేశాయి. ఇది కాస్త ఆందోళన కలిగిస్తోంది. గ్రూప్ దశలో, ఇషాన్ కిషన్ నుంచి వరుణ్ చక్రవర్తి, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ వరకు అందరూ బాగా రాణించారు. అయితే, కొంతమంది ఆటగాళ్ళు అంచనాలను అందుకోలేకపోయారు. వారి ప్రదర్శన ఆధారంగా సూపర్ 8 నుంచి ఎలిమినేట్ అయ్యే అవకాశం ఉంది. వారిలో ముగ్గురు ఆటగాళ్ల పేర్లు ఎక్కువగా వినిపిస్తోంది. 2025లో అభిషేక్ శర్మ 859 పరుగులు చేశాడు. అదే బ్యాట్స్‌మన్ 2026 ు20 ప్రపంచ కప్‌లో మొదటి మూడు ఇన్నింగ్స్‌లలో తన ఖాతా తెరవడంలో విఫలమయ్యాడు. దీంతో ఏం జరుగుతోందనే అనుమానం చాలా మందిలో కనిపిస్తోంది. ప్రపంచ కప్‌లో అభిషేక్ శర్మ ఇప్పటికే 0 పరుగులకే హ్యాట్రిక్ అవుట్‌లను సాధించాడు. గ్రూప్ దశ కంటే సూపర్ 8 దశ చాలా కఠినంగా ఉంటుంది. జట్టుకు గట్టి సవాల్‌గా మారనుంది. అభిషేక్ పేలవమైన ఫామ్ టీమ్ ఇండియా ప్రపంచ కప్ గెలవాలనే ఆశలకు ఆటంకం కలిగించక ముందే అతన్ని ప్లేయింగ్ 11 నుంచి తొలగించే అవకాశం ఉంది.గ్రూప్ దశలో రింకు సింగ్ నాలుగు మ్యాచ్‌లు కూడా ఆడాడు. ఖూూతో జరిగిన మ్యాచ్‌లో, అతను 14 బంతుల్లో కేవలం 6 పరుగులు మాత్రమే చేయగలిగాడు. అప్పటి నుంచి అతను మూడు ఇన్నింగ్స్‌లలో 6, 4, 4 బంతులను ఎదుర్కొన్నాడు. అతనికి ఎక్కువగా 7 స్థానంలో బ్యాటింగ్‌కు వస్తున్నాడు. కానీ వాషింగ్టన్ సుందర్ రాకతో, రింకును ప్లేయింగ్ ఎలెవన్ నుంచి తొలగించవచ్చు. రింకు ఎక్కువ బంతులు ఆడలేదు, కాబట్టి అతను పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. అయితే, వాషింగ్టన్ సుందర్ బ్యాటింగ్‌లో కూడా ఇలాంటి పాత్ర పోషించగలడు, అతని రాక బౌలింగ్ విభాగాన్ని పటిష్టం అవుతుంది. అర్ష్‌దీప్ సింగ్ ఆడతా డా లేదా కొత్త ఆటగాడు ఆడతాడా అనేది పిచ్ పరిస్థి తులపై ఆధారపడి ఉంటుంది. శ్రీలంకలో పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో, టీమ్ ఇండియా అర్ష్‌దీప్‌ను పక్కనపెట్టి, అదనపు స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను జట్టులోకి తీసుకుంది.



# మా జట్టుకు ఓ విరాట్ కోహ్లీ కావాలి..

2026 టీ20 ప్రపంచకప్ గ్రూప్ దశ నుంచే హాట్ ఫేవరెట్ ఆస్ట్రేలియా జట్టు అనూహ్యంగా నిష్క్రమించింది. ఈ ఓటమి అనంతరం ఆస్ట్రేలియా స్టార్ బౌలర్ పాట్ కమ్మిన్స్ భారత రన్ మెషిన్ విరాట్ కోహ్లీపై చేసిన వ్యాఖ్యలు క్రికెట్ ప్రపంచంలో చర్చనీయాంశంగా మారాయి. వరల్డ్ కప్‌లో జింబాబ్వేతో జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఓటమిని విశ్లేషిస్తూ, ఒక దశలో 18 బంతుల్లో 48 పరుగులు కావాల్సిన పరిస్థితిని కమ్మిన్స్ గుర్తుచేశారు. ఆ సమయంలో విరాట్ కోహ్లీ తప్ప మరే బ్యాటర్ కూడా ఆ లక్ష్యాన్ని ఛేదించలేడని ఆయన అభిప్రాయపడ్డారు. “మా జట్టులో ప్రతిభావంతులైన ఆటగాళ్లు ఉన్నారు, కానీ మాకొక విరాట్ కోహ్లీ లేడు. మ్యాచ్ ఓడిపోయే స్థితిలో ఉన్నప్పుడు ఒత్తిడిని చిత్తు చేస్తూ జట్టును ఒంటి చేత్తో గెలిపించే సత్తా ఒక్క కోహ్లీకే ఉంది,” అని కమ్మిన్స్ తెలిపారు. జింబాబ్వేతో ఆడిన మ్యాచ్‌లో ఆఖరి ఓవర్లలో అలాంటి ఇన్నింగ్స్ ఆడగలిగే బ్యాటర్ లేకపోవడం వల్లే ఓడిపోయామని ఆయన వెల్లడించారు. కోహ్లీ క్రీజులో ఉంటే ప్రత్యర్థి జట్టులో భయం ఉంటుందని, 37 ఏళ్ల వయసులో కూడా అతడి ఫిట్నెస్, ఆట పట్ల అంకితభావం అద్భుతమని కమ్మిన్స్ కొనియాడారు. విరాట్ కోహ్లీ కేవలం తన బ్యాటింగ్ సామర్థ్యంతోనే కాకుండా, తన ఫిట్నెస్‌తోనూ అందరినీ ఆకట్టుకుంటున్నారు. 37 ఏళ్ల వయసులో కూడా కోహ్లీ చూపిస్తున్న ఫిట్నెస్, ఆట పట్ల ఉన్న అంకితభావం అద్భుతమని, అది ఏ యువ ఆటగాడికైనా స్ఫూర్తిదాయకమని కమ్మిన్స్ కొనియాడారు. ఆస్ట్రేలియా బ్యాటర్లు ఒత్తిడికి లోనై వికెట్లు పారేసుకున్న చోట కోహ్లీ ఉంటే పరిస్థితి మరోలా ఉండేదని కమ్మిన్స్ అభిప్రాయపడ్డారు.



# భారత్ సెమీస్ చేరదు

## ● పగటి కలలు కంటున్న పాక్ క్రికెటర్!

టీ20 వరల్డ్ కప్ 2026 కీలక దశకు చేరుకుంది. లీగ్ దశ ముగిసి సూపర్-8 సమరానికి తెరలేస్తున్న వేళ మైదానంలో ఆట కంటే ముందే మైండ్ గేమ్స్ మొదలయ్యాయి. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌కు చెందిన మాజీ క్రికెటర్ మహ్మద్ ఆమిర్ టీమిండియాపై చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో కార్చిచ్చు రేపుతున్నాయి. టీమిండియా సెమీఫైనల్‌కు చేరే అవకాశమే లేదంటూ ఆయన చేసిన జోస్యంపై క్రికెట్ అభిమానులు తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు.లీగ్ దశలో టీమిండియా అజేయంగా నిలిచినప్పటికీ.. మహ్మద్ ఆమిర్ మాత్రం భారత బ్యాటింగ్ వైఫల్యాలనే ప్రధానంగా ప్రస్తావించారు. పాకిస్థాన్‌తో జరిగిన హై-వోల్టేజ్ మ్యాచ్‌లో మినహా, మిగిలిన లీగ్ మ్యాచ్‌ల్లో భారత టాపార్డర్ తడబడిందని ఆయన విమర్శించారు. అమెరికా, నమీబియా వంటి జట్లతో ఆడినప్పుడు కూడా బ్యాటింగ్ లైనప్ కుప్పకూలిందని.. ఇలాంటి ప్రదర్శనతో బలమైన జట్లు ఉండే సూపర్-8లో నెగ్గుకురావడం అసాధ్యమని ఆమిర్ అభిప్రాయపడ్డారు. “భారత్ సెమీస్ చేరదు.. ఇది రాసి పెట్టుకోండి” అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు అక్కసుతో కూడినవిగా కనిపిస్తున్నాయి.మహ్మద్ ఆమిర్ తన విశ్లేషణలో టీమిండియాను పక్కన పెట్టి, ఇతర జట్లకు ప్రాధాన్యత ఇచ్చారు. ప్రస్తుతం ఉన్న ఫామ్ ప్రకారం దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ జట్లు అత్యంత ప్రమాదకరంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఏ జట్టునైనా ఓడించే సత్తా ఈ రెండు జట్లకు ఉందని, గ్రూప్-1 నుంచి ఇవే సెమీస్‌కు వెళ్తాయని జోస్యం చెప్పారు. 2024 డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన భారత్ కంటే, ఈ జట్లే నిలకడగా ఉన్నాయని అమీర్ వాదించడం గమనార్హం.

# సికిందర్ రజా అరుదైన ఘనత!



క్రికెట్‌లో వయసు అనేది కేవలం ఒక నెంబరే అని మరోసారి నిరూపించాడు జింబాబ్వే కెప్టెన్ సికందర్ రజా. ఈ టీ20 వరల్డ్‌కప్‌లో ఆడుతున్న రజా జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. గురువారం శ్రీలంకతో మ్యాచ్‌లోనూ రజా అత్యుత్తమ ఇన్నింగ్స్‌లో చెలరేగిపోయాడు. తుఫాన్ ఇన్నింగ్స్‌తో తమ జట్టుకు విజయం అందించాడు. ఈ క్రమంలో టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ రికార్డును రజా బ్రేక్ చేశాడు.కాగా, ఈ మ్యాచ్‌లో రజా 26 బంతుల్లోనే 45 పరుగులు బాదాడు. 4 సిక్సర్లు, 2 ఫోర్లు ఉన్నాయి. కీలకమైన దశలో బ్రియాన్ బెన్నెట్‌తో కలిసి 65 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. దీంతో అతడికి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. అయితే ఈ అవార్డును అందుకోవడం ద్వారా సికందర్ రజా కొత్త రికార్డును సృష్టించాడు. నిన్నటికి సికిందర్ రజా వయసు 39 సంవత్సరాల 301 రోజులు. దీంతో ఓకెప్టెన్‌గా ×జజ టోర్నమెంట్‌లో 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును గెలుచుకున్న అతి పెద్ద వయస్కుడిగా రజా రికార్డు కొట్టాడు. ఇదివరకు ఈ రికార్డ్ భారత్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ పేరిట ఉండేది. అతడు 2025 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో న్యూజిలాండ్‌పై విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కించుకున్నాడు. అప్పటికి హిట్‌మ్యాన్ వయసు 37 సంవత్సరాల 331 రోజులు. తాజాగా రజా ఈ రికార్డ్‌ను బ్రేక్ చేశాడు. రోహిత్‌ను మాత్రమే కాకుండా సికందర్ పాకిస్థాన్ మాజీ క్రికెటర్ షోయబ్ మాలిక్‌ను కూడా అధిగమించాడు. టీ 20 ప్రపంచ కప్ చరిత్రలో 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు గెలుచుకున్న రెండో పెద్ద వయస్కుడిగా నిలిచాడు. ఈ జాబితాలో రజా కంటే శ్రీలంక మాజీ స్టార్ క్రికెటర్ సనత్ జయసూర్య (39 సంవత్సరాల 345 రోజులు) మాత్రమే ముందున్నాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే, శ్రీలంకతో జరిగిన ఈ మ్యాచ్‌లో జింబాబ్వే 6 వికెట్ల తేడాతో నెగ్గింది. 179 పరుగుల లక్ష్యాన్ని 19.3 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి ఛేదించింది.

# గౌరవప్రదంగా వీడ్కోలు పలికిన కోచ్ జోనాథన్ ట్రోట్

ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్‌ను ప్రపంచ వేదికపై ఓ శక్తివంతమైన జట్టుగా నిలబెట్టిన కోచ్ జోనాథన్ ట్రోట్ తన పదవీకాలాన్ని ముగించారు. టీ20 ప్రపంచ కప్ 2026లో ఆఫ్ఘనిస్తాన్ ప్రయాణం గ్రూప్ దశలోనే ముగిసినప్పటికీ.. కెనడాపై గెలుపుతో గౌరవప్రదంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో ట్రోట్ తన మనసులోని మాటలను పంచుకుంటూ కన్నీటిపర్యంతమయ్యారు.తను కోచ్‌గా బాధ్యతలు స్వీకరించడం వెనుక ఉన్న కథను జోనాథన్ ట్రోట్ గుర్తుచేసుకున్నారు. “నిజానికి ఈ పదవి నాకంటే ముందు నా సహచరుడు గ్రాహం థోర్ప్‌కు దక్కాల్సింది. కానీ ఆయన ఆరోగ్య కారణాల దృష్ట్యా ఆ బాధ్యత తీసుకోలేకపోయారు. అలా అదృష్టవశాత్తూ 2022లో ఈ అవకాశం నా తలుపు తట్టింది. దాన్ని నేను పూర్తి ఉత్సాహంతో స్వీకరించాను. ఈ నాలుగేళ్ల ప్రయాణం నా జీవితంలో మర్చిపోలేనిది” అని జోనాథన్ ట్రోట్ పేర్కొన్నారు.మైదానంలో విజయాల కంటే, ఆటగాళ్ల వ్యక్తిగత జీవితాల్లో వచ్చిన మార్పులే తనకు ఎక్కువ సంతృప్తిని ఇచ్చాయని ట్రోట్ అన్నారు. “ఈ క్రికెట్ ద్వారా ఆటగాళ్లు తమ కుటుంబాల తలరాతలను మార్చుకోవడాన్ని దగ్గర నుంచి చూశాను. వారి జీవితాల్లో వచ్చిన సామాజిక, ఆర్థిక మార్పుల్లో నేను ఒక చిన్న భాగం కావడం నాకు దక్కిన గొప్ప గౌరవం. నేను ఈ ఆటను ఎంతలా ప్రేమిస్తున్నానో నా ఆటగాళ్లకు అర్థమైందని భావిస్తున్నాను.” అని భావోద్వేగానికి గురయ్యారు.ప్రస్తుత ప్రపంచకప్ ప్రదర్శనపై స్పందిస్తూ.. దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌ను ఆయన ప్రస్తావించారు. “దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో మేము దురదృష్టవశాత్తూ ఓడిపోయాం. ఒకవేళ ఆ మ్యాచ్ గెలిచి ఉంటే సూపర్-8 సమీకరణాలు మరోలా ఉండేవి. ఏదేమైనా భవిష్యత్తులో ఈ జట్టు మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నాను” అని ఆకాంక్షించారు. జోనాథన్ ట్రోట్ కోచ్‌గా ఉన్న సమయంలోనే ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ స్వర్ణ యుగాన్ని చూసింది. 2023 వన్డే ప్రపంచకప్‌లో ఇంగ్లాండ్, పాకిస్థాన్‌లను ఓడించి సంచలనం సృష్టించింది. 2024 టీ20 ప్రపంచకప్‌లోఆస్ట్రేలియాపై చారిత్రాత్మక విజయం సాధించి తొలిసారి సెమీఫైనల్‌కు చేరింది. ఐసీసీ ర్యాంకింగ్స్‌లో అగ్రశ్రేణి జట్లను ఓడించి ప్రపంచ క్రికెట్‌లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది.వచ్చినప్పుడు ఒక విదేశీయుడిగా వచ్చిన జోనాథన్ ట్రోట్, వెళ్లేటప్పుడు ప్రతి ఆఫ్ఘన్ క్రికెట్ అభిమాని గుండెల్లో ఒక హీరోగా నిలిచిపోయారు.




# పెద్ద జట్లకు జింబాబ్వే వార్నింగ్ బెల్స్!

క్రికెట్‌లో ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవరూ ఊహించలేరు. ఒకప్పుడు పసికూనగా భావించిన జట్టు ఏకంగా ప్రపంచ విజేతలకే చుక్కలు చూపిస్తుంటే ఆ కిక్కే వేరుగా ఉంటుంది. ప్రస్తుత టీ20 వరల్డ్ కప్‌లో సరిగ్గా ఇదే సీన్ రిపీట్ అవుతోంది. గ్రూప్ స్టేజ్ మ్యాచులు మొదలైనప్పుడు జింబాబ్వే జట్టు సూపర్ 8కి వెళ్తుందని ఎవరు కూడా అంచనా వేసి ఉండరు. కానీ ఎవరి అంచనాలకు అందకుండా ఆ జట్టు అత్యుత్తమ క్రికెట్ ఆడుతూ సూపర్ 8కు దూసుకెళ్లింది. ఈ టోర్నీలో జింబాబ్వే జట్టు చూపించిన కసి, పోరాట పటిమ చూస్తుంటే ఇప్పుడు పెద్ద జట్లకు కూడా వణుకు మొదలైంది. అంతా అయిపోయింది! అనుకున్న కథను మళ్లీ మొదటి నుంచి రాస్తూ, సరికొత్త రికార్డులతో దూసుకుపోతున్న ఆ జట్టు ప్రస్థానం ఇప్పుడు క్రీడా ప్రపంచంలో హాట్ టాపిక్‌గా మారింది. జింబాబ్వే క్రికెట్ చరిత్రలో గత కొన్ని ఏళ్లు చాలా ఇబ్బందికరంగా సాగాయి. ముఖ్యంగా 2024 టీ20 వరల్డ్ కప్‌కు కనీసం అర్హత కూడా సాధించలేకపోవడం ఆ జట్టు అభిమానులను తీవ్రంగా కలిచివేసింది.



# అంతర్జాతీయ క్రికెట్‌కు నవనీత్ ధలివాల్ గుడ్‌బై!

టీ20 ప్రపంచ కప్ 2026లో గ్రూప్ దశ ముగియడంతో అనేక జట్ల ప్రయాణం ముగిసింది. ఈ క్రమంలో కెనడా క్రికెట్ చరిత్రలో మోస్ట్ సక్సెస్‌ఫుల్ క్రికెటర్, మాజీ కెప్టెన్ నవనీత్ ధలివాల్ అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. గురువారం చెన్నైలోని చెపాక్ స్టేడియంలో ఆఫ్ఘనిస్థాన్ జట్టుతో జరిగిన చివరి గ్రూప్ మ్యాచ్ తర్వాత ఆయన తన 11 ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌కు ముగింపు పలికాడు. 37 ఏళ్ల నవనీత్ ధలివాల్ కెనడా తరపున టీ20 అంతర్జాతీయ క్రికెట్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. తన కెరీర్లో 48 టీ20 మ్యాచ్‌ల్లో 1305 పరుగులు సాధించాడు. కేవలం బ్యాటర్‌గానే కాకుండా కెప్టెన్‌గా కూడా ఆయన జట్టును సమర్థవంతంగా నడిపించాడు. ఆయన నాయకత్వంలో కెనడా 29 టీ20ల్లో ఏకంగా 21 విజయాలను అందుకోవడం విశేషం.నవనీత్ ధలివాల్ తన కెరీర్‌లోని మధుర క్షణాలను గుర్తు చేసుకున్నారు.






# గన్నవరం విమానాశ్రయంలో జగన్ తో సినీ నటుడు బ్రహ్మానందం

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ ను ప్రముఖ సినీ నటుడు బ్రహ్మానందం కలిశారు. విజయవాడ గన్నవరం విమానాశ్రయంలో ఈ అరుదైన కలయిక చోటు చేసుకుంది. బెంగళూరుకు వెళ్లేందుకు జగన్ విమానాశ్రయానికి చేరుకున్నారు. అదే సమయంలో హైదరాబాద్ నుంచి ఒక పని మీద గన్నవరం చేరుకున్న బ్రహ్మానందం ఎయిర్ పోర్టులోనే ఉన్నారు. ఇద్దరూ ఒకరికొకరు తారసపడ్డారు. ఈ సందర్భంగా ఇద్దరూ కుశల ప్రశ్నలు వేసుకున్నారు. బ్రహ్మానందం యోగక్షేమాలు, ఆరోగ్యం గురించి జగన్ అడిగి తెలుసుకున్నారు. వీరి కలయికకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# మానస వారణాసి అదృష్టం

వెండితెరపై హీరోయిన్ గా కనిపించాలంటే అందం ఒక్కటే వుంటే సరిపోదు .. అదృష్టం కూడా ఉండాలి. ఎందుకంటే ఎంతటి గ్లామర్ ఉన్నప్పటికీ .. టాలెంట్ ఉన్నప్పటికీ .. స్టార్ డమ్ దక్కడం అంత తేలికగా జరగదు. చాలామంది హీరోయిన్స్ తమ సినిమా హిట్ అయితే చాలు, తమ మార్కెట్ .. పారితోషికం పెరిగిపోతుందని అనుకుంటారు. కానీ సినిమా హిట్ అయినా ఒక్కోసారి ఆ క్రెడిట్ ఎవరి ఎకౌంటులోకో వెళ్లిపోతూ ఉంటుంది. అందుకే అంటారు అదృష్టం కూడా ఉండాలని. హీరోయిన్స్ ఒకప్పటి మాదిరిగా తెరపై ఎక్కువ కాలం పాటు రాజ్యం చేసే పరిస్థితి లేదు. అందువలన ప్రతి సినిమా వాళ్లకి చాలా విలువైనదిగానే కనిపిస్తూ ఉంటుంది. హిట్ అయిన సినిమాతో మరింత పాప్యులర్ కావాలనే కోరుకుంటూ ఉంటారు. అయితే ఒక్కోసారి మొదటి ప్రయత్నం నిరాశపరిచినా, రెండో ప్రయత్నంతో దశ తిరిగిపోతూ ఉంటుంది. అలాంటి అందాల నాయికల జాబితాలో తాజాగా మానస వారణాసి పేరు కూడా చేరిపోయింది.మానస వారణాసి తెలంగాణ అమ్మాయి. అనేక అందాల పోటీలలో బహుమతులు గెలుచుకున్న నాజూకు నాయిక. 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమా తరువాత అంతా ఈ బ్యూటీని గురించే మాట్లాడుకుంటున్నారు. పొన్నాగి పూలతో పోతబోసినట్టు .. తామర రేకులతో రాశి పోసినట్టుగా కనిపించే ఈ సుందరి పేరు ఇప్పుడు యూత్ జపించే మధురమైన మంత్రమైపోయింది. ప్రస్తుతం టాలీవుడ్ లో గట్టిపోటీలేదు. ఇలాంటి సమయంలో ఎంట్రీ ఇవ్వడం ఈ భామకి కలిసొచ్చే విషయం. యంగ్ హీరోలంతా తమ ప్రాజెక్టుల కోసం ఇప్పుడు ఈ బ్యూటీని రికమెండ్ చేస్తున్నట్టుగా టాక్. సౌందర్యానికి సరైన అర్థంలా కనిపించే మానస వారణాసి, మున్ముందు మరెన్ని మహిమలు చేస్తుందో చూడాలి.





# చెన్నై నగరాన్ని చాలా మిస్ అవుతున్నాను: ప్రభాస్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఒక ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. తాను పుట్టి పెరిగిన చెన్నై నగరంతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. హైదరాబాద్‌కు రాకముందు తన బాల్యం అక్కడే గడిచిందని, అప్పుడప్పుడు ఆ నగరాన్ని చాలా మిస్ అవుతుంటానని తెలిపారు.ఇటీవల హిట్టయిన 'కపుల్ ఫ్రెండ్లీ' చిత్ర బృందంతో ప్రభాస్ ముచ్చటించారు. ఈ సినిమాలో సంతోష్ శోభన్, మానస వారణాసి జంటగా నటించారు. సినిమా కథలో ఎక్కువ భాగం చెన్నై నేపథ్యంలో సాగుతుంది. ఈ సందర్భంగా దర్శకుడు అశ్విన్ చంద్రశేఖర్.. "మీరు చెన్నై నుంచి ఇక్కడికి వచ్చారని విన్నాను. చెన్నై గురించి మీకేం గుర్తుంది?" అని ప్రభాస్‌ను అడిగారు.దీనికి ప్రభాస్ బదులిస్తూ, "నేను పుట్టింది అక్కడే. చెన్నైలోని డాన్ బాస్కో స్కూల్‌లో చదువుకున్నాను. హైదరాబాద్ వచ్చాక తమిళం దాదాపు మర్చిపోయాను. కానీ, రాజు మాస్టర్, ప్రభు మాస్టర్ వంటి వారితో పాటు తెలుగు పరిశ్రమలో పనిచేసే చాలా మంది టెక్నీషియన్లు తమిళులే. వారితో మాట్లాడుతూ ఉండటం వల్ల నా తమిళం మళ్లీ మెరుగైంది. ఇప్పటికీ చెన్నై వెళ్లినప్పుడు డాన్ బాస్కో స్కూల్ ను చూస్తుంటాను. ఆ నగరం నాకెంతో ఇష్టం" అని తన జ్ఞాపకాలను పంచుకున్నారు.

'కపుల్ ఫ్రెండ్లీ' సినిమాను యూవీ కాన్సెప్ట్స్ పతాకంపై అజయ్ కుమార్ రాజు నిర్మించగా, యూవీ క్రియేషన్స్ సమర్పిస్తోంది. లివ్-ఇన్ రిలేషన్‌షిప్‌లో ఉన్న ఒక జంట కథ ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కింది.

# 'కాక్ టెయిల్ 2'లో రష్మిక పాత్రపై వైరల్ న్యూస్



వరుస విజయాలతో దూసుకుపోతున్న రష్మిక మందన్న, ఇప్పుడు మరో ప్రయోగాత్మక పాత్రతో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు. బాలీవుడ్‌లో మోస్ట్ అవేటెడ్ మూవీగా భావిస్తున్న 'కాక్‌టెయిల్ 2'లో ఆమె పోషిస్తున్న పాత్ర గురించి ప్రస్తుతం సోషల్ మీడియాలో ఒక ఆసక్తికరమైన వార్త వైరల్ అవుతోంది. షాహిద్ కపూర్ ప్రధాన పాత్రలో రానున్న ఈ చిత్రంలో కృతి సనన్, రష్మిక మందన్న కీలక పాత్రలు పోషిస్తున్నారు.

బాలీవుడ్ మీడియా సమాచారం ప్రకారం.. ఈ సినిమాలో వీరిద్దరూ స్వలింగ ప్రేమికులుగా కనిపించనున్నట్లు తెలుస్తోంది. దీనిపై అధికారిక సమాచారం రాకపోయినప్పటికీ వీరి పాత్రల గురించి ప్రచారం మాత్రం జోరుగా సాగుతోంది. ఇదొక విభిన్నమైన ట్రయాంగిల్ లవ్ స్టోరీ అని, రష్మిక-కృతి పాత్రల మధ్య కెమిస్ట్రీ సినిమాకే హైలైట్‌గా నిలవనుందని టాక్ వినిపిస్తోంది. దీనిపై అధికారిక ప్రకటన రాకపోయినప్పటికీ, ఈ వార్త సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.హోమీ అదజానియా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ జనవరి 31వ తేదీతో పూర్తయింది. 2012లో సైఫ్ అలీ ఖాన్, దీపికా పదుకొణె నటించిన సూపర్ హిట్ 'కాక్‌టెయిల్' చిత్రానికి ఇది సీక్వెల్‌గా వస్తోంది. ఈ సినిమాలో షాహిద్ మునుపెన్నడూ చూడని సరికొత్త లుక్‌లో కనిపిస్తారని దర్శకుడు వెల్లడించారు. త్వరలోనే ఈ మూవీ రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామని చెప్పారు. విభిన్న పాత్రలతో తన మల్టీటాలెంట్‌ను నిరూపించుకుంటున్న రష్మికకు, ఈ 'కాక్‌టెయిల్ 2' బాలీవుడ్‌లో మరో పెద్ద బ్రేక్ ఇస్తుందేమో చూడాలి.

# శ్రీ విజయ వారాహి చిత్రం ప్రారంభం



ఆర్యా హీరోగా పోలూ రు కృష్ణ దర్శకత్వంలో ఓ యాక్షన్ థ్రిల్లర్ రూపొందుతోంది. శ్రీ విజయ వారాహి మూవీస్ బ్యానర్ పై మురుకుంట్ల అరవింద్, విజయ భారతి నిర్మిస్తున్న ఈ కొత్త చిత్రం గురువారం పూజా కార్యక్రమాలతో ఘనం గా ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి దశరథ్ క్లాప్ కొట్టారు. నిర్మాత విజయ భారతి కెమెరా స్విచాన్ చేయగా, నిర్మాతలు టీంకు స్క్రిప్ట్ అందజేశారు. మూవీ యూనిట్ అందరూ వేడుకలో పాల్గొన్నారు. ఈ చిత్రంలో దశరథ్, వాసుకి, ఆడుకలం నరేన్, సమ్మిట గాంధీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. మార్చి మొదటి వారం నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. మూవీ లాంచ్ ఈవెంట్ లో నిర్మాత మురుకుంట్ల అరవింద్ మాట్లాడుతూ "మా అబ్బాయి ఆర్యా మొదటి సినిమాకి కృష్ణ చెప్పిన కథ బావుంటుందని అనిపించింది. చాలా అద్భుతమైన కథ ఇది.

# విరోధం పెట్టుకొని బతకలేవు...

## పట్టుదల వదిలేయ్... టాక్సిక్ టీజర్ విడుదల

'టాక్సిక్' అనే చిత్రంలో రాకింగ్ స్టార్ యశ్ హీరోగా నటిస్తున్నారు. ఈ సినిమాకు గీతూ మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తుండగా కెవిఎన్ ప్రొడక్షన్‌లో నిర్మిస్తున్నారు. యశ్ పక్కన ఐదు హీరోయిన్లు నటిస్తున్నారు. గంగా పాత్రలో నయనా తారా, నదియా పాత్రలో కియారా అద్వానీ, ఎలిజెబెత్‌గా హ్యూమా ఖురేషీ, రెబెకాగా తారా సుతారియా, మెలిసాగా రుక్మిణి వసంత్, రాయ్ పాత్రలో యశ్ నటిస్తున్నారు. టాక్సిక్ అనే సినిమా' ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్ అప్స్' అనే ఉప శీర్షికను యాడ్ చేశారు. ఈ చిత్రానికి సంబంధించిన టీజర్‌ను విడుదల చేశారు. 'ఈ సారి యుద్ధం వేరు... వాళ్ల కుతాంత్రాలు వేరు... అందరితో విరోధం పెట్టుకొని బతకలేవు, పట్టుదల వదిలేయ్' అనే డైలాగ్ మోస్ట్ వైలెంట్‌గా అనిపించింది. మార్చి 19న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613